



visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం | 18 నవంబర్ 2023 | హైదరాబాద్






సంపుటి 17 | సంచిక 27

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల పంచమి ఉ.9.46, ఉత్తరాషాఢ రా.1.22 వర్జ్యం. ఉ.10.11 నుంచి 11.42 వరకు తిరిగి తె.5.06 నుంచి రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.6.05 నుంచి 7.38 వరకు

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



- సెన్సెక్స్ 188 పాయింట్లు పతనం
- నిఫ్టీ 34 పాయింట్లు క్షీణత
- భారీ నష్టాల్లో ఫైనాన్స్ స్టాక్స్

వివరాలు-5లో

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం



6లో

- రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూకంపం
- దక్షిణ ఫిలిప్పీన్స్‌పై ప్రభావం
- ఒకరి మృతి, 18 మందికి గాయాలు
- సునామీ భయం లేదన్న పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం

## ఏపీలో ఎస్సై నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే



7లో

- నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ కోర్టును ఆశ్రయించిన ఎస్ఐ అభ్యర్థులు
- ఎత్తు అంశంలో ఇప్పుడు అనర్హులు అంటున్నారని పిటిషన్
- ఎస్ఐ అభ్యర్థుల తరపున వాదించిన జడ శ్రావణ్



## బీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

3లో

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములకు పట్టాల పంపిణీ
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు
- టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి
- బొంరాస్‌పేట్, దుద్యాల రోడ్‌షోలలో పాల్గొన్న రేవంత్ రెడ్డి

# పోలింగ్ ప్రశాంతం

- మధ్య ప్రదేశ్‌లో 71 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 68 శాతం
- రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు
- ఛత్తీస్‌గఢ్‌లో నిన్న రెండో విడత పోలింగ్
- సీఎం, డిప్యూటీ సీఎం సహా ఎనిమిది మంత్రులు పోటీ

*మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ క్రతువు శుక్రవారం ముగిసింది. మధ్య ప్రదేశ్‌లో 71 శాతం పైగా, ఛత్తీస్‌గఢ్‌లో 68 శాతం వోటింగ్ నమోదైంది. ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 7న తొలి విడత పోలింగ్ జరగగా శుక్రవారం 70 స్థానాలకు తుది విడత పోలింగ్ చేపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లో సాయంత్రం 5 గంటలకు, మధ్య ప్రదేశ్‌లో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగింసింది.*





6లో

# డీప్ ఫేక్ ఆందోళనకరం

- డీప్ ఫేక్ వీడియోల విజృంభణపై ప్రధాని మోడీ స్పందన
- ఇటీవల రష్మిక, కాజోల్ డీప్ ఫేక్ వీడియోలు వైరల్
- ప్రధాని మోడీ కూడా డీప్ ఫేక్ బాధితుడే
- తాను ఓ పాట పాడినట్లు వీడియో రూపొందించారన్న మోడీ
- తెలిసిన వాళ్లు ఆ వీడియోను తనకు పంపించారని వెల్లడి
- ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాకు వినతి

*ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో డీప్ ఫేక్ వీడియోలు విస్తృతంగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా సినీ తారల అభ్యంతరకర దృశ్యాలతో ఉన్న డీప్ ఫేక్ వీడియోలు కలకలం రేపుతున్నాయి. వేరొకరి ముఖాల స్థానంలో రష్మిక మందన్న, కాజోల్ వంటి తారల ముఖాలను మార్ఫింగ్ చేసి రూపొందిస్తున్న ఆ వీడియోలు నిజమైనవే అని భ్రమించేలా ఉంటున్నాయి. అంత ఎందుకు ? ప్రధాని నరేంద్ర మోడీ ఒక పాట పాడినట్లు డీప్ ఫేక్ వీడియో రూపొందించడం అది ఎంతటి తీవ్రమైన సమస్యో చెబుతోంది. అటువంటి వీడియోలపై సర్వత్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు.*



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఆత్మగౌరవాన్ని చాటుదాం

## కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం

- ఆలోచించండి-సత్తా చాటండి
- ధరణిని తీసేసి మళ్లీ దళారుల రాజ్యం తేవాలని కాంగ్రెస్ చూస్తున్నది
- బీజేపీకి మత పిచ్చి తప్ప వేరే ఏమీ రాదు
- మసీదులు తవ్వుడనేది సంస్కారమున్నోళ్లు చేసే పనేనా?
- మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం
- కాంగ్రెస్ పాలనకు, బిఆర్ఎస్ పాలనకు తేడా గమనించండి
- నేను దీక్ష చేసినంకనే కాంగ్రెస్ వాళ్ళు రాష్ట్రాన్ని ఇచ్చిండ్రు
- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- కరీంనగర్, వరంగల్ జిల్లాలలో ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట మునిగినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో మూడోసారి భారత రాష్ట్ర సమితి పార్టీని అధికారంలోకి తేవాలని, తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిర్వాకాలను గత 50 సంవత్సరాల లో దగ్గర నుంచి చూసామని , తెలంగాణకు చేసిన నష్టం చాలక మళ్ళీ అదికారం కోసం వెంపర్లాడుతున్నదని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనకు, తమ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను చూడాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ హయాంలో అనేక బాధలు పడిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు.

3లో





## బిఆర్ఎస్ పథకాలే ప్రచార అస్త్రాలు

3లో

- కర్ణాటక నేతల ప్రచారంపై ఆగ్రహం
- దమ్ముంటే అక్కడ హామీలు అమలు చేయండి
- ఇక్కడికి వచ్చి నీతులు చెప్పుడు కాదు
- నిప్పులు చెరిగిన మంత్రి హరీష్ రావు

## అంతా ఇంతే!



ఆయనది పాము గుర్తేమో...


# కాంగ్రెస్‌కు అధికారమిస్తే కులగణన



3లో

- ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతి పైసా పేదలకే వెళ్తుంది
- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ
- బీఆర్ఎస్, బీజేపీ నేతలు కొంత మందికి మాత్రమే లబ్ది చేకూరుస్తారు
- ప్రధాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లబ్ది
- ప్రత్యేక రాష్ట్రం సాకారమైన తరువాత అణగారిన వర్గాలు లాభపడలేదు
- మా ప్రభుత్వం ఏర్పాటైన అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భరోసా





# జగన్ పాలనలో భారీగా పెరిగిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా వృ్వద్ధి సాధించిందని, ఏటా సగటున 12.70% వృ్వద్ధితో అన్ని రంగాల్లో భారీ వృ్వద్ధి నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు. గత చంద్రబాబు నాయుడు పాలనలో 2018-19 సంవత్సరంలో రూ.8,73,721.11 కోట్లుగా ఉన్న రాష్ట్ర స్థూల ఉత్పత్తి, సీఎం జగన్ పాలనలో 2022-23లో రూ.13,17,728.15 కోట్లు వృ్వద్ధి నమోదు చేసిందని అన్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో జగన్ పాలనలో రాష్ట్ర జీఎస్ డీపీ రూ. 4.44 లక్షల కోట్లు వృ్వద్ధి నమోదు చేసిందని అన్నారు. రాష్ట్రంలో భూమి సంబంధిత సమస్యలన్నింటికీ ఒకేసారి పరిష్కారం చూపిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంస్కరణలు దేశానికే ఆదర్శమని, పేదోడికి ప్రభుత్వం అందించిన భూమిపై యాజమాన్య హక్కులు కల్పిస్తూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం పేదోడికి పట్టం కట్టిందని అన్నారు. రాష్ట్రంలో పేదోడికిచ్చిన 27.41 లక్షల ఎకరాల భూములపై యాజమాన్య హక్కులు కల్పించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు. నిరుపేదలకు కొత్తగా రాష్ట్రంలో 46వేల ఎకరాల భూమి పంపిణీ చేసిందని అన్నారు. లంక భూములకు అసైన్మెంట్ పట్టాలు అందించిందని, చుక్కలు, షరతులు గల పట్టా భూములపై ఆంక్షలు తొలగించిందని అన్నారు.

# పేదలకు వెన్నుదన్ను



● సింహం సింగిల్‌గానే వస్తుంది ● తోడేళ్లన్నీ ఏకమైనా ఏమీ చేయలేరు ● నేను ప్రజలను, దేవుడిని నమ్ముకున్నా ● దళిత రైతుల రుణాలు మాఫీ చేసి సర్వ హక్కులు కల్పించబోతున్నాం ● ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదు ● పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నాం ● గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం ● నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తి ● నూజివీడులో అసైన్డ్, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఏలూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : దశాబ్ధాలుగా అనుభవదారులుగా రైతులకు హక్కులు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పెత్తందార్లకు పేదలను పిలవడం నచ్చదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా భూ సర్వే చేస్తున్నామన్నారు. రెండు విడతల సర్వే పూర్తైందని, మూడో విడత ప్రారంభించబోతున్నామన్నారు. సీఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. 27లక్షల 42 వేల ఎకరాలకు సంబంధించి16 లక్షల 21వేల మందికి హక్కులు కల్పించ బోతున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములను అత్తగారి సొత్తులా భావించి స్వాధీనం చేసుకునేవారన్నారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చంద్రబాబు చేర్చారని జగన్ పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములపై దళిత రైతుల రుణాలు మాఫీ చేస్తూ, సర్వ హక్కులు కల్పించబోతున్నామన్నారు. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మూడు కేటగిరీలుగా పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని జగన్ వెల్లడించారు.

**ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదు** : చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడినే జరిగిందని మండిపడ్డారు. ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదని అన్నారు. తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయన్న సీఎం జగన్ చంద్రబాబుకు మిగతా సామాజిక వర్గాలపై ఎలాంటి అభిప్రాయం ఉందో గుర్తు తెచ్చుకోవాలని ప్రజలకు సూచించారు.

ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మేనిఫెస్టోలపై కమిట్‌మెంట్ లేని నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు.

**తోడేళ్ళన్నీ ఏకమైనా ఏమీ చేయలేరు** : ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ తోడేళ్లంతా ఏకమవుతున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై ప్రతి ఇంటికి బెంజ్ కారు ఇస్తమంటారు. నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014 చంద్రబాబు, పవన్ ఏకమై ఇచ్చిన హామీలు నెరవేర్చారా అనే ఆలోచించాలని సూచించారు. తనకు ప్రజా దీవెనలు ఉన్నంత వరకు ఎవరితోనూ పొత్తు పెట్టుకోనని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడంతోపాటు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు అందజేశారు. చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించడం, భూమి కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూములపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం జగన్ ఈ సభలో ప్రారంభించారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు.

**పేదలకు వెన్నుదన్ను** : పేదవాళ్లకు వెన్నుదన్నుగా ఉంటే పెత్తందార్లకు నచ్చడం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు లో అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. 2003 నాటి అసైన్డ్ భూములకు హక్కు కల్పిస్తున్నాం. కొత్తగా డీకేటి పట్టాలను అందిస్తున్నాం. మొదటి దశలో 18లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామన్నారు.

**నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తి** : నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయింది. సర్వే పూర్తి అయిన గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. భూ తగాదాల సమస్యలను పరిష్కారం చూపిస్తూ రికార్డులు అప్‌డేట్. వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేపడుతున్నాం. అసైన్డ్ భూములకు భూ హక్కులు కల్పిస్తున్నామని తెలిపారు. చుక్కల భూములకు సైతం పరిష్కారం చూపించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూములకూ హక్కులు కల్పిస్తున్నాం. గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం. లంక భూమి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించాం. గ్రామ ఇనామ్ సర్వీస్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాం. దళిత వర్గాల కోసం రాష్ట్రవ్యాప్తంగా స్మశానవాటికలకు స్థలాలు కేటాయించామన్నారు.

**భారీ భూ పంపిణీ కి శ్రీకారం** : భారీ భూ పంపిణీ కార్యక్రమానికి నూజివీడు వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఒక్క ఏలూరు జిల్లాలోనే 10,303 మందికి 12,886.37 ఎకరాల భూమిని శాశ్వత హక్కుతో అందించారు. 31 గ్రామాల్లో ఎస్సీ శ్మశాన వాటికలకు 33.32 ఎకరాలను ఇదే వేదిక నుంచి మంజూరు చేశారు.

**నారా లోకేశ్ రాజకీయాలకు పనికిరాడు** : నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్టీఆర్ టీడీపీని స్థాపిస్తే నేడు చంద్రబాబు అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. 2018 తెలంగాణ ఎన్నికల్లో టీడీపీకి రెండు సీట్లు వచ్చాయి. 2024 ఏపీ ఎన్నికల్లో టీడీపీకి ఒక్క సీటు కూడా రాదు. 175కు 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ కచ్చితంగా గెలుస్తుంది. నారా లోకేశ్ రాజకీయాలకు పనికిరాడు. ఏదైనా వ్యాపారం పెట్టుకోవాలి. లోకేశ్ ఏదైనా ఇండస్ట్రీ ప్రారంభిస్తానంటే సీఎం జగన్‌కు చెప్పి అనుమతులు ఇప్పిస్తాను. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘతన సీఎం జగన్‌దే. దివంగత వైఎస్సార్ వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చారు. చంద్రబాబు ఎవ్వరికీ పట్టాలు ఇవ్వలేదు. నూజివీడుకు చంద్రబాబు చేసిందేమీ లేదు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు రెండు సీట్లు కూడా రావని స్పష్టం చేశారు.

**గోడు విన్నారు.. పోడు భూములిచ్చారు** : గిరిజనుల గోడును ఆలకించి నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోడు భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వోఎఫ్ఆర్ యాక్ట్) ద్వారా పట్టాలిచ్చి రికార్డు సృష్టించారు. గిరిజనులకు పోడు భూముల పంపిణీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా నిలిపారు. 2008 నుంచి 2019 వరకు గత ప్రభుత్వాలు 95,649 గిరిజన కుటుంబాలకు 2,33,410 ఎకరాలకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలిచ్చాయి. వీటిల్లో గత పదకొండేళ్లలో ఇచ్చిన మొత్తం పట్టాల్లో అత్యధికంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పంపిణీ చేసినవే కావడం గమనార్హం. వాస్తవానికి పోడు భూములకు పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టింది కూడా వైఎస్సారే. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత నాలుగున్నరేళ్లలో ఏకంగా మొత్తం 1,30,368 కుటుంబాలకు 2,87,710 ఎకరాలకు పట్టాలిచ్చి పేదలకు మేలు చేయడంలో తండ్రి కంటే రెండు అడుగులు ముందుంటానని నిరూపించుకున్నారు.

**డీకేటీ పట్టాల పంపిణీ** : గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని (రిజర్వ్ ఫారెస్ట్ కాని భూమి) వారు సాగు చేసుకొని జీవించేలా రాష్ట్ర ప్రభుత్వం డీకేటీ పట్టాల రూపంలో పంపిణీ చేస్తుంది. గత నాలుగున్నరేళ్ల కాలంలో ఈ కార్యక్రమం ద్వారా 26,287 మంది గిరిజనులకు 39,272 ఎకరాల భూమిని పంపిణీ చేయడం గమనార్హం.



# జగన్-కరవు కవల పిల్లలు


● జగన్ ఎక్కడ ఉంటే కరవు అక్కడ ఉంటుందన్న లోకేశ్ ● రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ పనైపోయిందని వ్యాఖ్య ● ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందని ట్వీట్ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, కరవు రెండూ కవల పిల్లలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఇద్దరిదీ విడదీయలేని బంధమని ధ్వజమెత్తారు. జగన్ ఎక్కడుంటే, కరవు అక్కడ ఉంటుందని మండిపడ్డారు. రైతుల్ని ఓడించిన జగన్ పనైపోయింది. ఐరన్ లెగ్ జగన్‌ను ఏపీ మొత్తం ద్వేషిస్తోంది అని లోకేశ్ దుయ్యబట్టారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్, కరవు కవల పిల్లలు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు చేశారు. వైఎస్ జగన్ ఎక్కడుంటే కరవు అక్కడుంటుందని నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ విధానాలపై రైతులు విసుగెత్తిపోయారని త్వరలోనే జగన్ పని అయిపోతుందంటూ హెచ్చరించారు. రైతుల్ని ఓడించిన జగన్ పనైపోయింది. ఐరన్ లెగ్ జగన్‌ను ఏపీ మొత్తం ద్వేషిస్తోంది అని లోకేశ్ దుయ్యబట్టారు. ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందని లోకేశ్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు లోకేశ్ ట్వీట్ చేశారు. ఇకపోతే విద్యార్థులకు ప్రభుత్వ బకాయిలను తక్షణమే విడుదల చేయాలంటూ సీఎం జగన్‌కు నారా లోకేశ్ గురువారం లేఖ రాసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు తక్షణమే విడుదల చేయాలంటూ నారా లోకేశ్ సీఎం జగన్ కు లేఖ రాశారు. ఫీజు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని నారా లోకేశ్ సూచించారు. అంతేకాదు, కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యాసంవత్సరం పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థి-తల్లి జాయింట్ అకౌంట్ అంటూ మెలికపెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లోకేశ్ తన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 470 మండలాల్లో కరవు ఉంటే 103 మండలాలను మాత్రమే ప్రభుత్వం ప్రకటించింది.. 70 ఏళ్ల తర్వాత అక్టోబర్ లో లోటు వర్షపాతం నమోదైంది.. వరి సాగు గణనీయంగా తగ్గిపోయింది.. ఇతర పంటలు వేయడం లేదు.. వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రులు కనీసం సమీక్షలు కూడా నిర్వహించడం లేదు.. కరవు ప్రాంతాలలో పర్యటిస్తుంటే కడుపు తరుక్కుపోతోంది.. రాష్ట్రంలో కరవు లేని జిల్లా లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.


# దొమ్మేరులో ఘటనలపై సీఐడీ విచారణకు ముఖ్యమంత్రి ఆదేశించారు



● దొమ్మేరు పరిణామాలపై తీవ్ర మనస్థాపానికి గురి చేశాయి ● ముఖ్యమంత్రి, కొవ్వూరు ప్రజల ఆశీస్సులతోనే దళిత మహిళనైన తనకు హోమ్‌మంత్రి పదవి ● వివరాలను వెల్లడించిన హోమ్‌మంత్రి తానేటి వనిత

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు రూరల్ మండలం దొమ్మేరులో గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలపై తనకు ఏమీ సంబంధం లేకపోయినా కొంతమంది బొంతా మహేంద్ర మరణాన్ని స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకోవడం అత్యంత బాధాకరమని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. దొమ్మేరు పరిణామాలన్నీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి వివరించామని, మహేంద్ర మరణంపై అన్ని వాస్తవాలు బయటకు వచ్చేలా తాను విచారణ కోరగా ముఖ్యమంత్రి సీఐడీ విచారణకు ఆదేశించారని తానేటి వనిత వెల్లడించారు. శుక్రవారం కొవ్వూరు హోంమంత్రి కార్యాలయంలో మీడియా ప్రతినిధులకు వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దొమ్మేరులో బొంతా మహేంద్ర మరణం, దానిపై తనను నిందించడం చాలా మనస్థాపానికి గురయ్యానని తెలిపారు. మహేంద్ర మరణంలో తాను ఏ విధంగా కారకులు అవుతానని ప్రశ్నించారు. తనపై వచ్చిన అభియోగాలపై ఇంకా ఆశ్చర్యంలోనే ఉన్నానన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో రాజకీయంగా వైసీపీని ఎదుర్కోలేక తనపై, ప్రభుత్వం మీద, పార్టీ మీద జనసేన పార్టీ వాళ్లు రాజకీయ కుట్ర చేస్తున్నారన్నారు. అమాయకులైన దళితులను ఉపయోగించుకుని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి చెక్ పెట్టేందుకు సీఐడీ ఎంక్వైరీ ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. నవంబర్ 13వ తేదీన జడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి కూడా తనతో పాటు ఉదయం పూట గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారని, ఆమె భర్త నుంచి ఫోన్ వస్తే ఫ్లెక్సీల వివాదంలో అబ్బాయిని పోలీసులు తీసుకెళ్తున్నారని చెప్పారని వివరించారు. వెంటనే తన పీఏతో ఫోన్ చేయించి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. తర్వాత ఏం జరిగిందో.. జడ్పీటీసీ నాకు తెలియజేయలేదన్నారు. నవంబర్ 14న పెనకనమెట్ట గడప గడపకు కార్యక్రమంలో మహేంద్ర పాయిజన్ తీసుకున్నారని నాయకుల ద్వారా తెలిసిందన్నారు. చాగల్లు ఆసుపత్రి నుంచి రాజమండ్ర ఆసుపత్రి షిఫ్ట్ చేశారని తెలిసి బొల్లినేని ఆసుపత్రి డాక్టర్ కి తాను స్వయంగా ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని, మహేంద్ర తన కుటుంబ సభ్యుడని మాట్లాడినట్లు తెలిపారు. విజయవాడకు తరలించిన విషయం హోంమంత్రికి తెలియదన్నారు. 15వ తేదీ ఉదయం ఏలూరు డీఐజీ నుంచి మిస్డ్ కాల్ ఉందన్నారు.

# ఏపీకి తుపాను ముప్పు లేనట్లే



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడింది. దీనికి 'మిధిలీ' అని నామకరణం చేశారు. మాల్దీవులు సూచించిన మేరకు ఈ పేరు పెట్టారు. ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉన్న ఈ తుపాను ఒడిశాలోని పరదీప్‌కు దక్షిణ ఆగ్నేయంగా 190 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గంటకు 20 కిమీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోంది. ఈ తుపాను శనివారం (18) తెల్లవారు జామున బంగ్లాదేశ్ తీరంలోని ఖెపుపారా వద్ద తీరం దాటనున్నది. ఇది భూభాగంపైకి ప్రవేశించే సమయంలో బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లో గంటకు 80 కిమీ పైగా వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తుపాను ప్రభావం ఆంధ్ర ప్రదేశ్‌పై ఉండదని వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ అమరావతి విభాగం సూచించింది.

# ముఖ్యమంత్రి పర్యటన వాయిదా



పాతపట్నం, మేజర్ న్యూస్ : ఈనెల 23న జిల్లాలోని పలాస నియోజకవర్గంలో జరగాల్సిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన వాయిదా పడినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ శుక్రవారం రాత్ర విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇది తాత్కాలిక వాయిదా మాత్రమేనని త్వరలోనే సీఎం పర్యటన వివరాలను తెలియజేస్తామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పలాసలో ఉద్దానం మంచినీటి పథకం, కిడ్నీ రీసెర్చ్ సెంటర్లను ప్రారంభించాల్సి ఉందని, జిల్లా ప్రజలు వాటికోసం ఎదురు చూస్తున్నారని త్వరలోనే సంబంధిత తేదీలను తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఈనెల 21వ తేదీన పాతపట్నంలో జరగాల్సిన సామాజిక సాధికార యాత్రకు కూడా తాత్కాలిక వాయిదా పడిందని, దానికి సంబంధించిన తేదీలు కూడా త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

# జనసేనకు రఘురామ కృష్ణంరాజు ప్రచారం



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలకు నరసావురం పార్లమెంట్ సభ్యులు రఘు రావ౦కృష్ణంరాజున౦ ఆహ్వానించారు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జనసేన మిత్ర పక్షాలుగా కొనసాగుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఉమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పోటీ చేస్తున్నారు. ఈ తరుణంలో నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘు రామకృష్ణంరాజు ప్రచార నిర్వహిస్తే క్షత్రియ సామాజిక వర్గంతో పాటు ఇతర సెటిలర్ ఓట్లు తమకు ఉపయోగపడతాయి అన్న విధంగా రఘు రామకృష్ణం రాజుతో జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చర్చించారు. ఈ తరుణంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో రఘురామ కృష్ణంరాజు జనసేన అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తే మరింత మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# మీడియాపై మంత్రి అంబటి రాంబాబు అసహనం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి :ఏపీ మంత్రి అంబటి రాంబాబు గన్నవరం ఎయిర్ పోర్టులో మీడియాపై చిర్రుబుర్రులాడారు. విమానం దిగి వస్తున్న ఆయనను మీడియా పలకరించింది. గుడ్ ఈవెనింగ్ సర్ అంటూ మీడియా ప్రతినిధులు మంత్రిని విష్ చేశారు. ఏమీ లేదబ్బా విషయం అంటూ అంబటి కారెక్కి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. అయితే ఆయనను పోలవరం, తదితర అంశాలపై ప్రశ్నలు అడిగేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించారు. ఈ క్రమంలో మంత్రి అంబటి భద్రతా సిబ్బంది తమను తోసివేశారని రిపోర్టర్లు ఆరోపించారు.

# ఆపన్నులను ఆదుకున్న సిఎం వైఎస్ జగన్



నూజివీడు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మరోసారి తన మానవతను చాటుకున్నారు. నూజివీడులో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం తిరిగి హెలిపాడ్ కు వెళ్లబోతుండగా, అక్యూట్ మైలోడ్ లుకేమియా, మానసిక వికలాంగత్వం పరాప్లేగియా వ్యాధి, కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పలువురు ముఖ్యమంత్రిని కలిసి తమ దీన పరిస్థితిని తెలియజేసి, తమను ఆదుకోవాలని కోరారు. వారి అనారోగ్య పరిస్థితుల నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నుండి పూర్తి వివరాలను ముఖ్యమంత్రి వివరంగా అడిగి తెలుసుకున్నారు. రోగుల దీన పరిస్థితిని చూసి చలించిన ముఖ్యమంత్రి వారికి తాను అండగా ఉంటానని చెప్పి, వెంటనే వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో, వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగంతో తక్షణమే స్పందించి ఆపన్నులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. లింగపాలెం మండలం బోగొలుకు చెందిన తాడేపల్లి అనితాపాల్ కు, నూజివీడు పట్టణం కొత్తపేట కు చెందిన శీలం నాగమురళీకృష్ణ కు, పెదవేగి మండలం రాయన్నపాలెం కు చెందిన పల్లగాని శ్రీనివాసరావు కు, పెదవేగి మండలం లక్ష్మీపురం కు చెందిన గుడ్ల రంగారావుకు, అగిరిపల్లికి చెందిన సాదం గోపీనాథ్, తూర్పు గోదావరి జిల్లా సమనస గ్రామానికి చెందిన మండా హేమ కు, నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన మండపాటి రమేష్ కు, పశ్చిమ గోదావరి జిల్లా కొప్పర్రు కు చెందిన బద్ద రత్నకుమారి కి కృష్ణా జిల్లా మర్లపాలెం గ్రామానికి చెందిన పెదగాముల్ల కృష్ణవేణి కి లక్ష రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారు.

# సీఎం నిర్ణయం చారిత్రాత్మకం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పేదలకు భూముల పంపిణీ, వారి భూములపై సర్వహక్కులు కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. అసైన్మెంట్ భూములను పొంది ఏళ్ల తరబడి వాటిని వివిధ నిబంధనల పరిధిలో సాగు చేసుకుంటున్న పేదలకు ఈరోజు జగనన్న తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్ల గొప్ప ఆస్తిగా ఈ భూములు మారాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2003 కంటే ముందు భూములను పొందిన పేదలందరికీ ఆ భూములను సెక్షన్ 22- ఏ నుండి తొలగించి సర్వహక్కులతో క్రయవిక్రయాలు, రుణం పొందడానికి వారసత్వపు ఆస్తిగా అందించడానికి, ప్రభుత్వం వెసులుబాటు కల్పించడంతో దళిత పేద వర్గాల అందరికీ లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 20 లక్షల మందికి పైగా పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అంతేకాక రాష్ట్రంలోని దళిత స్మశాన వాటికలకు 951 ఎకరాల భూమిని కేటాయించటం పట్ల దళితులంతా హర్షిస్తున్నారని ఆయన అన్నారు. ఈ నిర్ణయాల వల్ల వైసీపీ ప్రభుత్వం దళిత, పేద ప్రజల పక్షపాతి అని మరోసారి రుజువయ్యిందని ఆయన అన్నారు.





# ఆత్మగౌరవాన్ని చాటుదాం

## కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబుదాం

● ఆలోచించండి-సత్తా చాటండి ● ధరణిని తీసేసి మళ్లీ దళారుల రాజ్యం తేవాలని కాంగ్రెస్ చూస్తున్నది ● బీజేపీకి మత పిచ్చి తప్ప వేరే ఏమీ రాదు ● మసీదులు తవ్వుడనేది సంస్కారమున్నోళ్లు చేసే పనేనా? ● మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాం ● కాంగ్రెస్ పాలనకు, బిఆర్ఎస్ పాలనకు తేడా గమనించండి ● నేను దీక్ష చేసినంకనే కాంగ్రెస్ వాళ్ళు రాష్ట్రాన్ని ఇచ్చిండ్రు ● కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం అంటూ వ్యాఖ్య ● కరీంనగర్, వరంగల్ జిల్లాలలో ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్



సూర్య కరీంనగర్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట మునిగినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో మూడోసారి భారత రాష్ట్ర సమితి పార్టీని అధికారంలోకి తేవాలని, తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కరీంనగర్, వరంగల్ జిల్లాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వాకాలను గత 50 సంవత్సరాల లో దగ్గర నుంచి చూసామని , తెలంగాణకు చేసిన నష్టం చాలక మళ్ళీ అదికారం కోసం వెంపర్లాడుతున్నదని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనకు, తమ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను చూడాలని ప్రజలను కోరారు.కాంగ్రెస్ హయాంలో అనేక బాధలు పడిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ఇస్తామని ఇచ్చిన హామీని కూడ కాంగ్రెస్ ఇవ్వలేదన్నారు. తాను దీక్షకు దిగిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే మోసపోతారని కేసీఆర్ చెప్పారు. 58 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలనలో బాధలు పడ్డామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్టుగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రూ. 200 పెన్షన్ మాత్రమే ఇచ్చిన



విషయాన్ని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వం పెన్షన్ ను ఎంతిస్తుందో మీకు తెలుసునని చెప్పారు. తమకు మరోసారి అధికారం కల్పిస్తే వచ్చే ఐదేళ్లలో పెన్షన్ ను రూ. 5016 వరకు పెంచుతామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. రైతు చనిపోతే రూ. 5 లక్షల భీమాను కూడ అందిస్తున్న విషయాన్ని కేసీఆర్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ ద్వారా భూముల సమస్యలు లేవన్నారు. ధరణి పోర్టల్ ను ఎత్తివేసి భూమాత పోర్టల్ తెస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయాన్ని కేసీఆర్ ప్రస్తావించారు. గతంలో కూడ ఇదే తరహాలో భూభారతిని కాంగ్రెస్ కొనసాగించిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అంశంలోని అంశాలపై కేసీఆర్ విమర్శలు చేశారు.కొండగట్టు ఆలయాన్ని దివ్యధామంగా తీర్చిదిద్దుతామని కేసీఆర్ హామీ ఇచ్చారు. రూ. 1000 కోట్లు ఖర్చు పెట్టి కొండగట్టును అబివృాఎద్ధి చేస్తామన్నారు. కొండగట్టు అభివృాఎద్ధిపై ప్రణాళికలు రూపొందించినట్టుగా ఆయన వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో నీటి కోసం వందల బోర్లు వేసిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ను 24 గంటల విద్యుత్ ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేసీఆర్ చెప్పారు. ప్రధాన మంత్రి మోడీ స్వంత రాష్ట్రం గుజరాత్ లో కూడ 24 గంటల ఉచిత విద్యుత్ రైతులకు అమలు చేయడం లేదన్నారు. రైతుల కష్టాలు తీరేలా ఒక ప్రణాళికను రూపొందించినట్టుగా ఆయన చెప్పారు. దేశంలో 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ఏర్పాటు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడ మంజూరు చేయలేదన్నారు. అంతేకాదు, దేశ వ్యాప్తంగా నవోదయ స్కూళ్లను మంజూరు చేసిన కేంద్ర సర్కార్ తెలంగాణకు ఒక్క స్కూల్ కూడ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఈ విషయమై ఓటు కోసం వచ్చే బీజేపీ నేతలను నిలదీయాలని కేసీఆర్ కోరారు.

# బిఆర్ఎస్ పథకాలే ప్రచార అస్త్రాలు

● కర్ణాటక నేతల ప్రచారంపై ఆగ్రహం
● దమ్మంటే అక్కడ హామీలు అమలు చేయండి
● ఇక్కడికి వచ్చి నీతులు చెప్పడు కాదు
● నిప్పులు చెరిగిన మంత్రి హరీష్‌రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పై మంత్రి హరీష్రావు శుక్రవారం నాడు ఇక్కడ సెటైర్లు వేశారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలంగాణ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. మరోసారి అధికారం చేపట్టాలనే లక్ష్యంతో సాగుతున్న అధికార బీఆర్ఎస్, ఎలాగైనా సీఎం కేసీఆర్ ను గద్దెదించ అధికారంలోకి రావాలని వ్యూహ రచన చేస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఏ చిన్న అవకాశం వచ్చినా,ఏ చిన్న తప్పు దొర్లినా,ఆ అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకుంటున్నారు. ఇలా నేతల మాటల తూటాలతొ ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పై మంత్రి హరీష్రావు దుయ్యబట్టారుతెలంగాణలో కర్ణాటక నేతల ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ హామీలు చేయలేని ఇచ్చి, అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. తొలుత కర్ణాటక ప్రజలకు ఇచ్చినా హామీలకు నేరవేర్చాలని అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్ణాటకలో ప్రకటించిన ఐదు హామీలనే అమలు చేయలేని రాహుల్ గాంధీ..తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎలా నేరవేశారని నిలదీశారు. తెలంగాణ ప్రజలను మోసం చేయటానికి వస్తున్నారని అన్నారు. ప్రజల్ని మోసం చేసిన రాహుల్ గాంధీ.. రాంగ్ గాంధీగా మారారని విమర్శించారు. వన్ ఛాన్స్ ప్లీజ్ అంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే.. ఎక్స్క్యూజ్మీ ప్లీజ్ అంటుందని మంత్రి హరీష్ రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వంద అబద్ధాలడైనా తెలంగాణ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. కరువు వస్తుంది, కర్ఫ్యూ వస్తుంది అని సెటైర్లు వేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రైతు ఆత్మహ్యతలు తగ్గాయనీ, కానీ, కర్ణాటకలోని కాంగ్రెస్ పాలన హయంలో 357 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మంత్రి హరీష్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ రంగు రంగుల ప్రపంచం చూవుతోందని, తెలంగాణ వెలుగుల దీపావళి లా చూడాలని అనుకుంటున్నారా..? దివాలా తీసిన కర్ణాటక కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. కర్ణాటక ఫెయిల్యూర్ కు మోడల్ అనీ, రాహుల్గాంధీకి ఓటర్ల తగిన బుద్ధిచెబుతారని హరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సినీనటి, మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల విజయశాంతి భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలి పదవి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించారు. కిషన్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ తీరుపై ఆమె ఆగ్రహంగా ఉన్నారు. తెలంగాణ వ్యతిరేకులతో వేదిక పంచుకోవాల్సి వచ్చిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి ఎక్స్(ట్విటర్)లో పేర్కొన్నారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. ఈక్రమంలో ఈరోజు ఆమె కాంగ్రెస్‌లో చేరారు

# బీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

● ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములకు పట్టాల పంపిణీ ● అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు ● టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ● బొంరాస్‌పేట్, దుద్యాల రోడ్‌షోలలో పాల్గొన్న రేవంత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములకు పట్టాల పంపిణీ జరిగిందని, తమ హయాంలోనే బొంరాస్‌పేట్ అభివృద్ధి చెందిందని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.2018లో దుద్యాలను మండల కేంద్రం చేస్తామని ఆనాడే నేను మాటా ఇచ్చానన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం వికారా బాద్ జిల్లా బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలాల్లో జరిగిన రోడ్ షోలలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ పూర్తి చేస్తామన్న బీఆర్ఎస్ హామీ నెరవేరలేదని, కృష్ణా జలాలు తీసుకోస్తామని మోసం చేశారని మండిపడ్డారు. మాదనపూర్ నుంచి ఇక్కడ తండాలకు రోడ్లు వేయించింది తానేనన్నారు.పదేళ్లలో ఈ ప్రాంతానికి సీఎం కేసీఆర్ చేసిందేమీలేదని, ఓటుకు పదివేలు ఇచ్చి బీఆర్ఎస్ గెలవాలనుకుంటోందని, డబ్బు, మద్యంతో ఎన్నికల్లో గెలవాలని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బంగారు తెలంగాణ సంగతేమో కానీ భార్య మెడలో బంగారం అమ్మే పరిస్థితి తెలంగాణలో దాపురించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల మొదటి తారీఖున రూ.2,500 ఖాతాలో వేస్తామని స్పష్టం చేశారు.రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని, మహిళలందరికీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఆయన చెప్పారు. రైతులకు, కౌలు రైతులకు ఏటా ఎకరాకు రూ.15 వేలు అందిస్తామన్నారు. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తామని, ప్రతీ పేదవాడు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల సాయం అందిస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల



రుణమాఫీ చేస్తామని, చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పెన్షన్ అందిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.అదే విధంగా దుద్యాలను మండల కేంద్రం చేశారు గాని అక్కడ ఉండాల్సిన పోలీస్ స్టేషన్,జూనియర్ కళాశాల,ఏ ఆఫీసులు లేవని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు, పరిగి కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్ రెడ్డి,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్‌కు అధికారమిస్తే కులగణన

● ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు ● కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతి పైసా పేదలకే వెళ్తుంది ● మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ ● బీఆర్ఎస్, బీజేపీ నేతలు కొంత మందికి మాత్రమే లబ్ధి చేకూరుస్తారు ● పథాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లబ్ధి ● ప్రత్యేక రాష్ట్రం సాకారమైన తరువాత అణగారిన వర్గాలు లాభపడలేదు ● మా ప్రభుత్వం ఏర్పాటైన అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తాం ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భరోసా

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారమిస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి స్పష్టం చేశారు. వరంగల్ రుద్రమదేవి కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన పాదయాత్రగా సభా ప్రాంగణానికి వచ్చారు. రోడ్డుపై నడుస్తూ స్థానికులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ తరఫున ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన దాదావు ఒకటిన్నర కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు. ఆయన మాట్లాడారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతి పైసా పేదలకే వెళ్తుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తాం. భారాస, భాజపా నేతలు కొంత మందికి మాత్రమే లబ్ధి చేకూరుస్తారు. ప్రధాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లాభం చేకూరుస్తారు. తెలంగాణ రాష్ట్రం సాకారమైన తరువాత దళితులు, మైనారిటీలు, అణగారిన వర్గాలు లాభపడతాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు. అందుకే మా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కులగణన చేపడతాం. ఏఏ కులాలు వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకొని అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తాం.భారత్ జోడో యాత్ర సందర్భంగా కన్యాకుమారి మొదలుకొని కశ్మీర్ వరకు పాదయాత్ర చేశాను. ఆ సమయంలో ఆరెస్సెస్, భాజపా ప్రజలను ఏ విధంగా విభజిస్తున్నాయో అర్థమైంది. ఇది విద్వేషాలు రగిలించే దేశం కాదు ప్రేమను పంచే దేశం అని చెప్పదల్చుకున్నా. భాజపా, భారాస ఒక్కటే. ఒకరు దిల్లీలో పనిచేస్తే.. మరొకరు తెలంగాణలో పనిచేస్తున్నారు. ఈ రెండు పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటున్నాయి. తెలంగాణలో భాజపా నాయకులు కొన్నాళ్లు హడావిడి చేసి ఇప్పుడు చప్పుడు చేయకుండా ఉన్నారు. భారాసను గెలిపించడానికి వారు పనిచేస్తున్నారు. లోక్‌సభలోనూ ఈ రెండు పార్టీలు కలిసిమెలిసి ఉన్న విషయాన్ని నేను సభలో గమనించాను. అన్ని బిల్లులకు భారాస మద్దతు ఇచ్చింది. ఇక్కడ మరో పార్టీ ఉంది. అదే ఎంఐఎం. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భాజపాతో కొట్లాడుతుందో అక్కడ ఆ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుంది. భాజపా నుంచి డబ్బులు తీసుకొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. కేసీఆర్‌ను గద్దె దింపడమే మా ఏకైక లక్ష్యం. ఆ తరువాత దిల్లీలోని నరేంద్రమోదీని గద్దె దింపుతాం. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై తొలి మంత్రివర్గంలోనే నిర్ణయం తీసుకొని సంతకాలు పెట్టిస్తా అని రాహుల్ వివరించారు.

**ఆరు గ్యారంటీలివే :** మహాలక్ష్మి: మహిళలకు ప్రతి నెల రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. **రైతు భరోసా ప్రతి ఏటా:** రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు క్వింటాలుకు రూ.500 బోనస్

**గృహజ్యోతి:** ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్. **ఇందిరమ్మ ఇళ్లు:** ఇల్లులేని వారికి ఇంటి స్థలం-రూ.5లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం. **యువ వికాసం:** విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్. **చేయూత:** రూ.4వేల నెలవారీ పింఛను, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీల అమలు : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఇప్పటికే ఓటర్లు నిర్ణయించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను అక్షరాలా అమలు చేస్తామన్నారు.కర్ణాటకలో హామీ ఇచ్చిన విధంగా 5 గ్యారంటీలను అమలు చేసి చూపిస్తున్నాం. తెలంగాణలోనూ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేసి చూపిస్తాం. తొలి మంత్రివర్గ సమావేశంలోనే వాటిని ఆమోదిస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసి చూపిస్తాం. భాజపా నేతలు భారాసపై విమర్శలు తగ్గించేశారు. సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ పరస్పర విమర్శలు మానేశారు. కేసీఆర్‌కు పదవీ విరమణ సమయం వచ్చేసింది. ఓటమి తప్పదని ఆయనకు అర్థమైపోయిందిఅని ఖర్గే అన్నారు.






# డీప్ ఫేక్ ఆందోళనకరం

● డీప్ ఫేక్ వీడియోలతో వ్యవస్థకు పెను ముప్పు ● డీప్ ఫేక్ వీడియోల విజృంభణపై ప్రధాని మోడీ స్పందన ● ఇటీవల రష్మిక, కాజోల్ డీప్ ఫేక్ వీడియోలు వైరల్ ● ప్రధాని మోడీ కూడా డీప్ ఫేక్ బాధితుడే ● తాను ఓ పాట పాడినట్లు వీడియో రూపొందించారన్న మోడీ ● తెలిసిన వాళ్లు ఆ వీడియోను తనకు పంపించారని వెల్లడి ● సెలబ్రిటీలను భయపెడుతున్న డీప్‌ఫేక్ వీడియో ● ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాకు వినతి



న్యూఢిల్లీ : ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో డీప్ ఫేక్ వీడియోలు విస్తృతంగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా సినీ తారల అభ్యంతరకర దృశ్యాలతో ఉన్న డీప్ ఫేక్ వీడియోలు కలకలం రేపుతున్నాయి. వేరొకరి ముఖాల స్థానంలో రష్మిక మందన్న, కాజోల్ వంటి తారల ముఖాలను మార్ఫింగ్ చేసి రూపొందిస్తున్న ఆ వీడియోలు నిజమైనవే అని భ్రమించేలా ఉంటున్నాయి. అంత ఎందుకు ? ప్రధాని నరేంద్ర మోడీ ఒక పాట పాడినట్లు డీప్ ఫేక్ వీడియో రూపొందించడం అది ఎంతటి తీవ్రమైన సమస్యో చెబుతోంది. అటువంటి వీడియోలపై సర్వత్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. డీప్ ఫేక్ వీడియోలు మన వ్యవస్థకు పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని, సమాజంలో గందరగోళానికి దారి తీస్తున్నాయని మోడీ ఆందోళన వెలిబుచ్చారు.

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి ఇలా డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం సమస్యాత్మకమని, పెను ఆందోళనకరమని మోడీ అన్నారు. 'ఇటీవల తెలిసిన వాళ్లు నాకు ఒక వైరల్ వీడియో పంపించారు. అందులో నేను పాట పాడుతున్నట్లుగా ఉంది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేస్తూ డీప్ ఫేక్ వీడియోలు రూపొందిస్తున్నారు. ఇది సమస్యాత్మకమైన అంశం. డీప్ ఫేక్ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

ఈ తరహా వీడియోలపై మీడియా, పాత్రికేయులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నించాలి. కొత్త పుంతలు తొక్కుతున్న టెక్నాలజీతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంపై ప్రజలను సన్నద్ధం చేయాలి' అని మోడీ పిలుపు ఇచ్చారు. అంతే కాదు. వైరల్ అవుతున్న డీప్ ఫేక్ వీడియోలను గుర్తించి, వాటిని ఫ్లాగ్ చేసి హెచ్చరికలు జారీ చేయాలని చాట్ జీపీటీ బృందాన్ని కోరినట్లు మోడీ వెల్లడించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.


**డీప్ ఫేక్.. గుడ్.. బ్యాడ్.. అగ్లీ! గుర్తించడం ఎలా ?**

డీప్ ఫేక్ వీడియోలపై నెటిజన్లు, సినీతారలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కేంద్రం దీనిపై స్పందిస్తూ, మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలపై ఎక్స్ (ట్విటర్), ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మార్ఫింగ్ ఫోటోలపై ఫిర్యాదు అందిన 36 గంటలలోగా వాటిని తొలగించాలని సామాజిక మాధ్యమాలను కేంద్రం ఆదేశించింది. నిబంధనలు పాటించని సంస్థలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపింది.

ఎవరైనా, ఏదైనా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ రిసోర్స్ వినియోగించి వ్యక్తులను మోసం చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా పడుతుందని కేంద్రం హెచ్చరించింది.

# విదేశీ భూమిని ఒక్క అంగుళమూ ఆక్రమించుకోలేదు

● విదేశీ భూముల ఆక్రమణ వార్తలు అవాస్తవం ● చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ● భారత సరిహద్దు ఆక్రమణలపై తొలిసారిగా నోరు విప్పిన చైనా అధినేత ● భారత్ పేరును నేరుగా ప్రస్తావించని నేత




శాన్‌ఫ్రాన్సిస్కో : భారత్‌తో పంచుకుంటున్న వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసి), సరిహద్దు వద్ద తరచు ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణానికి కారణం అవుతూ వస్తోంది చైనా. లడఖ్ సమీపంలోని అక్సాయ్ చిన్, సిక్కిం వద్ద డోక్లాం జంక్షన్, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల ప్రదేశాలు దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు. తరచు సరిహద్దులను దాటుకుని, భారత భూభాగంపైకి వస్తుంటుంది ఆ దేశ సైన్యం. ఇదివరకు చైనా విడుదల చేసిన ఒక మ్యాప్ అరుణాచల్ ప్రదేశ్ మొత్తాన్నీ తనలో కలిపేసుకున్నట్లు చూపించింది. అరుణాచల్ ప్రదేశ్ భూభాగం మొత్తం తమ దేశంలో ఉన్నట్లు చైనా ఖనిజాభివృద్ధి విభాగం ఒక మ్యాప్‌ను విడుదల చేసింది. తమ దేశ భూభాగం అస్సాం సరిహద్దుల వరకు విస్తరించినట్లు చూపించింది అందులో. అక్కడితో ఆగలేదు. కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ సమీపంలో భారత్– చైనా వాస్తవాధీన రేఖ వద్ద గల వివాదాస్పద ప్రాంతం అక్సాయ్ చిన్ రీజియన్‌ను కూడా తమ దేశ భూభాగంగా చూపించింది. తైవాన్, దక్షిణ సముద్ర తీరం కూడా తమదేనని తేల్చి చెప్పింది చైనా ఆ కొత్త మ్యాప్ ద్వారా.

గతంలో అటువంటి సందర్భాలు చాలా వరకు ఉన్నప్పటికీ ఈ సారి మాత్ర దాని తీవ్రత పెరిగింది. ఇదివరకు అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో వివాదాస్పద, ఏ దేశానికీ చెందని భూభాగాన్ని మాత్రమే తమదని క్లెయిమ్ చేసుకుంటూ వచ్చింది డ్రాగన్ కంట్రీ. ఇప్పుడు దీనికి పూర్తి భిన్నంగా వ్యవహరించింది. ఏకంగా మొత్తం అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్‌చిన్ రీజియన్‌ను తమదంటూ చెప్పుకొంది. వీటన్నింటిపై చైనా అధినేత షీ జిన్‌పింగ్ స్పందించారు. ఆయన తన మౌనం వీడారు. జిన్‌పింగ్ తొలిసారిగా తన నోరు విప్పారు. తాము విదేశాలకు చెందిన భూమిని ఆక్రమించుకున్నట్లు వచ్చిన వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని తేల్చి చెప్పారు. ఒక్క అంగుళం కూడా విదేశీ భూమిని ఆక్రమించలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన అమెరికా పర్యటనలో ఉన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఏర్పాటైన ఆసియా– పసిఫిక్ ఎకనామిక్ కో ఆపరేషన్ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సు సైడ్ లైన్స్‌లో భాగంగా యూఎస్– చైనా బిజినెస్ కౌన్సిల్, నేషనల్ కమిటీ ఆన్ యూఎస్– చైనా రిలేషన్స్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు జిన్‌పింగ్. ఈ సందర్భంగా ఏర్పాటైన కమిటీ భేటీలో ఆయన మాట్లాడారు. తాము యుద్ధాన్ని కోరుకోవట్లేదని, అలాంటి వాతావరణాన్ని ప్రోత్సహించట్లేదని వివరించారు. ఏ ఒక్క దేశానికి చెందిన భూమిని ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని చెప్పారు. ఎక్కడా గానీ ఆయన భారత్ ప్రస్తావన తీసుకుని రాలేదు. చైనా ఆవిర్భవించినప్పటి నుంచీ విదేశాలతో సఖ్యతను మాత్రమే కోరుకుంటోందని, ఎటువంటి ఉద్రిక్తతకూ అవకాశం లేని విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని జిన్‌పింగ్ చెప్పుకొచ్చారు. యుద్ధాలు, యుద్ధ వాతావరణాన్ని ఏ దేశం కూడా కోరుకోబోదని, ఇతర దేశాలకు చెందిన భూమిని ఆక్రమించుకున్నారడనంలో అర్థం లేదని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు.

# మైనార్టీ ఓట్లపై పార్టీల నజర్

● ముస్లింల ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ ● ప్రభావితం చేయనున్న స్థానిక అంశాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ,నవంబర్ 17: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మైనార్టీల ఓట్లు అత్యంత కీలకంగా ఫలితంగానే ప్రధాన రాజకీయ పక్షాలు మైనార్టీ ఓట్లపై దృష్టిని కేంద్రీకరించాయి. ప్రత్యేకించి ప్రత్యేకించి మజ్లిస్ పార్టీ మజిలీస్ పార్టీ రంగాల్లో లేని స్థానాలలో మైనార్టీ ఓట్లకు డిమాండ్ పెరిగింది. ఆ ఓట్ల కోసం రాజకీయ పార్టీలు పడుతున్న పాట్లు వర్ణనాతీతం. వాస్తవిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో అత్యధికంగా బీసీ ఓటర్లు ఉంటారు. ఆ తర్వాత ఎస్సీ ఓటర్లది పై చేయిగా ఉంది. అయితే వీరంతా ఒక్కతాటిపైకి రావడం కష్టం. కానీ రాష్ట్రంలోని ముస్లింలు మాత్రం ఒకే నిర్ణయం మీద ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. గతంలో ఇది నిరూపితమైంది. అందువల్ల అందువల్ల ఈసారి కూడా తెలంగాణలో ముస్లిం ఓటర్లు కీలకంగా ఉండనున్నారు. రాబోయే ఎన్నికల్లో వారు ఎవరిని ఆదరిస్తారో వారే అధికార పగ్గాలు చేపట్టే అవకాశాలున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో సుమారు 14 శాతం ఉన్న ముస్లింలు ఉన్నారు. వీరిని ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు రాజకీయ పార్టీలు చేస్తున్నాయి.ఈ ఎన్నికల్లో ముస్లింలు స్థానిక పరిస్థితులతో పాటు రాష్ట్ర రాజకీయాలను కూడా ఆలోచించి ఓటు వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాలలో స్థానిక పరిస్థితులను బట్టి రాజకీయ పార్టీల సిద్ధాంతాలకు అనుగుణంగా మైనారిటీలు నిర్ణయాలు తీసుకునే అవకాశాలు సైతం లేకపోలేదు.ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామనే ఎంఐఎం పాతబస్తీకే పరితమైంది. అయినప్పటికీ ఆ పార్టీ ప్రభావం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో పడే బాల్ అవకాశం ఉంది. రాష్ట్రంలో 50 నియోజకవర్గాల్లో గెలుపోటములు శాసించే స్థాయిలో ముస్లింలు ఉన్నారు. పాతబస్తీ మినహాయిస్తే మిగతా ప్రాంతాల్లోని కొన్ని చోట్ల వారు కీలకం కానున్నారు. 13 చోట్ల 20 శాతానికి పైగా, 11 స్థానాల్లో 15--20 శాతం, 28 సీట్లలో 10--15 శాతం ఓట్లతో ముస్లింలు నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు.

2014, 2018లో బీఆర్ఎస్ కు మొగ్గు చూపిన ముస్లింలు ఈసారి కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ,బీజేపీపై పోరాటం చేస్తుండడంతో పాటు బీఆర్ఎస్ అవసరం ఉంటే బీజేపీతో కలిసే అవకాశం ఉండడంతో బీఆర్ఎస్ ముస్లిం ఓటర్లు దూరమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడు దీన్ని కాంగ్రెస్ ఆయుధంగా మార్చుకుంది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అయినప్పటికీ ముస్లిం ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడనుకుంటే వారికి,బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారంటే వారికి ఓటు వేసేందుకు మొగ్గు చూపుతున్నట్లు అధ్యయనంలో వెల్లడయింది. ఆయా నియోజకవర్గాల్లో ముస్లింలు స్థానిక సమస్యల కంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో బలపడకుండా ఉండడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిసింది. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ఎవరికి చెబితే వారికే ఓట్లేస్తారనేది కూడా ఒక భ్రమేనని తేలింది. కేసీఆర్కు ఎంఐఎం బహిరంగంగా మద్దతిస్తున్నా, రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు బీఆర్ఎస్కు గంపగుత్తగా ఓట్లేస్తారని గ్యారెంటీ లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ముస్లింలను ఆకట్టుకునేందుకు వారి సంక్షేమం కోసం సబ్ప్లాన్ కింద నాలుగు వేల కోట్ల బడ్జెట్తో మైనార్టీ డిక్లరేషన్ను ప్రకటించింది. మైనార్టీ జంటలకు రూ.1,60,000 ఆర్థిక సాయం, అబ్దుల్ కలాం తోఫా కింద విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల సాయం, ఇమామ్లకు12 వేల గౌరవ వేతనం వంటి ఆకర్షణీయమైన హామీలు ఇచ్చింది. మరోవైపు కాంగ్రెస్ ఆరు స్థానాల్లో ముస్లిం అభ్యర్థులను దింపింది. వీటిలో చార్మినార్, కార్వాన్, మలక్పేట్ కష్టంగా ఉన్నా, నిజామాబాద్ అర్బన్, జూబ్లీహిల్స్, నాంపల్లి నియోజకవర్గాల్లో ఆ పార్టీకి ఛాన్స్ ఉండే అవకాశం ఉంది.

## నేడు పుష్పయాగంకు అంకురార్పణ

### 19న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

తిరుమల మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో 19న ఆదివారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. శనివారం సాయంత్రం 6 నుంచి రాత్ర 8 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. **ఆర్జిత సేవలు రద్దు:** శనివారం అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీతీర్థం సందర్భంగా తిరుమల నుండి సారె తీసుకెళ్లాల్సి ఉన్నందున ఉదయం సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు. 19న ఆదివారం పుష్పయాగం రోజున కల్యాణోత్సవం, ఊంజల్సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఒక ప్రకటనలో పేర్కొంది.

## శ్రీవారి సేవలో పర్యాటక శాఖ మంత్రి

తిరుమల మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు రోజా, జబర్దస్త్ టీం శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రి జన్మదినం సందర్భంగా సహచర నటులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేపట్టారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో మంత్రికి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## మాది చేతల సర్కార్ కాంగ్రెస్,బిజెపీల వన్నీ కోతలే

### ఆ రెండు పార్టీల వాగ్దానాలు చూసి మోసపోవద్దు తెలంగాణ సమాజానికి కల్వకుంట్ల కవిత పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : కాంగ్రెస్, బీజేపీలు అధికారం కోసం ఆరాటపడుతున్నాయనీ, ఆ పార్టీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమది చేతల ప్రభుత్వం అని, ఆ రెండు పార్టీలకు అధికారం తప్ప ప్రజల సమస్యలు పట్టవని విమర్శించారు.శుక్రవారం ఆమె నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగిస్తూ బిజెపి, కాంగ్రెస్ లపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్ను నమ్ముదామా లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా అన్నది ఆలోచించాలని కోరారు. ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవని విమర్శించారు. నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్ ను మరోసారి ఆశీర్వదించాలని, అప్పుడే ఆత్మగౌరవంతో జీవన సాగించడానికి వెసులుబాటు కల్పించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల గురించి ఆలోచించవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తేలు వంటిదని ధ్వజమెత్తారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అంటున్నదని, 10 సార్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ ఏం చేసిందని నిలదీశారు.కర్ణాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెంవేర్చే ప్రయత్నం చేయడం లేదని, పెన్షన్లు, కరెంటు ఇవ్వడం లేదని విమర్శించారు. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కటాఫ్ డేట్ తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్లు అందిస్తామని ప్రకటించారు. ఆర్థిక భారం తగ్గించాలన్న ఉద్దేశంతో రూ.1200 గా ఉన్న గ్యాస్ సిలిండర్ ను రూ. 400 కే సబ్సిడీ కింద ఇస్తామని అన్నారు. జీవన్ రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సోనియా, రాహుల్ గాంధీలు అమవీరుల స్థూపం ముందు మోకరిల్లినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదని పేర్కొన్నారు. అమవీరులపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ ద్వారా కవిత ఘాటుగా స్పందించారు. పదేళ్లలో ఒక్కసారి కూడా గాంధీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తురాకపోవడం బాధాకరమన్నారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా అంటూ నిలదీశారు. గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా అంటూ ఆక్షేపించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా? అని అడిగారు. ఈ గడ్డమీద జోడోయాత్రలు చేసి ఒక్కసారి కూడా జై తెలంగాణ చెప్పకపోవడం దారుణం. ఈ రోజుకీ మీకు అమరవీరుల స్థూపానికి దారి తెలియకపోవడం అత్యంత బాధాకరం అని పేర్కొన్నారు.

## మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో భారీ మెజారిటీతో గెలుస్తున్నాం

### రాహుల్ గాంధీ ట్వీట్



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలైన మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది. మధ్య ప్రదేశ్‌లో శుక్రవారం 230 సీట్లకు ఒకే దశలో ఎన్నికలు జరగగా, ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం రెండవ దశ పోలింగ్ నిర్వహిండమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని కుండబద్దలు కొట్టేశారు. ఈ రెండు రాష్ట్రాలనూ భారీ మెజారిటీతో గెలవబోతున్నట్లు రాహుల్ ప్రకటించారు. మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయని రాహుల్ పేర్కొంటూ, ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు. 'మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలవబోతోంది, ఇళ్ల నుంచి బయటికి రండి, భారీ సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయండి' అని ఓటర్లకు రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. దీనితో పాటు మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో కూడిన ఒక నిమిషం వీడియోను కూడా రాహుల్ గాంధీ షేర్ చేశారు. దీనితో ఈ రెండు రాష్ట్రాల్లో గెలుపుపై తాము ఎంత నమ్మకంగా ఉన్నామో రాహుల్ గాంధీ చెప్పినట్లు అయింది. ఇప్పటికే పలు ఒపీనియన్ పోల్ సర్వేలు ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ రెండవ సారి గెలవడం ఖాయమని, అలాగే మధ్య ప్రదేశ్‌ను కూడా గెలుచుకుంటుందని తేల్చిచెప్పేశాయి. దీనితో కాంగ్రెస్ పార్టీతో పాటు రాహుల్ గాంధీలోనూ ఉత్సాహం కనిపిస్తోంది.

## మధ్య ప్రదేశ్‌లో 71 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 68 శాతం

● రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ● ఛత్తీస్‌గఢ్‌లో నిన్న రెండో విడత పోలింగ్ ● సీఎం, డిప్యూటీ సీఎం సహా ఎనిమిది మంది మంత్రులు పోటీ



న్యూఢిల్లీ : మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ క్రతువు శుక్రవారం ముగిసింది. మధ్య ప్రదేశ్‌లో 71 శాతం పైగా, ఛత్తీస్‌గఢ్‌లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 7న తొలి విడత పోలింగ్ జరగగా శుక్రవారం 70 స్థానాలకు తుది విడత పోలింగ్ చేపట్టారు. ఛత్తీస్‌గఢ్‌లో సాయంత్రం 5 గంటలకు, మధ్య ప్రదేశ్‌లో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. ఛత్తీస్‌గఢ్‌లో రెండవ విడత పోలింగ్ బరిలో మొత్తం 958 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్, ఉప ముఖ్యమంత్రి టీఎస్ సింగ్ దేవ్‌తో పాటు 8 మంది రాష్ట్ర మంత్రులు, నలుగురు ఎంపీలు తుది విడత ఎన్నికల్లో పోటీ చేశారు. అటు మధ్య ప్రదేశ్‌లో మొత్తం 230 స్థానాలకు శుక్రవారం ఒకే విడతలో పోలింగ్ నిర్వహించారు. రాష్ట్రంలో 2533 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రెండు రాష్ట్రాల్లో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనున్నది.

## నిజ్జర్ హత్య కేసులో భారత్ సహకరిస్తేనే వాణిజ్య ఒప్పందాలపై చర్చలు : కెనడా

● కెనడాలో హత్యకు గురైన ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ ● భారత్ హస్తం ఉందని ఆరోపించిన కెనడా ప్రధాని ట్రూడో ● దెబ్బ తిన్న రెండు దేశాల సంబంధాలు ● తాజాగా భారత్ పట్ల కఠిన వైఖరి వెలిబుచ్చిన కెనడా



ఒట్టావా : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలో హత్యకు గురి కాగా, ఆ హత్య వెనుక భారత నిఘా సంస్థ రా ఏజెంట్ల హస్తం ఉందని కెనడా తీవ్ర ఆరోపణలు చేసింది. అప్పటి నుంచి భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పుడప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ అగ్నికి ఆజ్యం పోస్తున్నారు. ఈ హత్యలో భారత దౌత్యవేత్తల ప్రమేయం ఉందని ట్రూడో కెనడా పార్లమెంట్‌లో వ్యాఖ్యానించారు.

ఈ నేపథ్యంలో కెనడా వాణిజ్య శాఖ మంత్రి మేరీ ఎన్జీ భారత్ పట్ల కఠిన వైఖరి వెలిబుచ్చారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించవలసిందేనని స్పష్టం చేశారు. భారత్ సహకరించినప్పుడే వాణిజ్య ఒప్పందాలపై చర్చలు ఉంటాయని తేల్చి చెప్పారు. ప్రస్తుతం కెనడా ప్రభుత్వం నిజ్జర్ హత్య కేసులో నిగ్గు తేల్చేందుకు కృషి చేస్తోందని మేరీ ఎన్జీ తెలిపారు. తమ దేశానికి చెందిన పౌరుడి హత్య కేసులో విదేశీ శక్తుల జోక్యం ఉందన్న ఆరోపణలు రావడాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. దర్యాప్తులో సహకరించేలా భారత్‌ను ఒప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిన తరువాతే భారత్‌తో సంబంధాలపై ఆలోచిస్తామని మేరీ ఎన్జీ ఉద్ఘాటించారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

● రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూకంపం ● దక్షిణ ఫిలిప్పీన్స్‌పై ప్రభావం ● ఒకరి మృతి : 18 మందికి గాయాలు ● సునామీ భయం లేదన్న పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం




మనీలా : పసిఫిక్ మహాసముద్రంలోని రింగ్ ఆఫ్ ఫైర్ జోన్‌లో ఉన్న ఫిలిప్పీన్స్‌లో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.7గా నమోదైంది. దక్షిణ ఫిలిప్పీన్స్‌లో సంభవించిన ఈ భూకంపం తీవ్రతకు భవనాలు దెబ్బ తిన్నాయి. ఆ తరువాత 6.2 తీవ్రతతో మరొక సారి భూమి కంపించింది. భూకంపం కారణంగా ఒకరు మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు.

కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయాం దోళనలకు గురై ఇళ్లలోంచి బయటికి పరుగులు తీశారు. మిండానావో దీవికి సమీపంలో 60 కిమీ లోతున భూకంపం కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. అయితే, సునామీ హెచ్చరికలు ఏవీ లేకపోవడంతో ఫిలిప్పీన్స్ తీర ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ భూకంపం కారణంగా సునామీ వచ్చే అవకాశం లేదని పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది.

## కొండపై రాజకీయాలు వద్దు

### మంత్రి అంబటి రాంబాబు



తిరుమల మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడడం భావ్యం కాదని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలన ఆయనకు అందజేశారు ఆలయం వెలుపల అంబటి రాంబాబు మీడియతో మాట్లాడుతూ. శ్రీవారి దర్శనం చాలా చక్కగా జరిగిందన్నారు. మీడియాతో నిన్న దురుసు ప్రవర్తన చూపారన్న ప్రశ్నకు తిరుమలలో స్వామి వారి సన్నిధిలో వేరే విషయాలు మాట్లాడబోనని మాట దాట వేశారు.



## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**ఆరు గ్యారంటీలతో పాటు 36 అంశాలు**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మేనిఫెస్టోను విడుదల చేశారు. ముందుగా ప్రకటించిన ఆరు గ్యారంటీల తోపాటు 36 అంశాలను అందులో చేర్చారు. అమర వీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు గౌరవభృతి అందిస్తా మని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. వీటితో పాటు వివిధ ఇతర అంశాలపై కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చింది. ఈ కార్య క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దు : కవిత



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని, చెప్పినవి చెప్పినట్లు చేస్తున్న బీఆర్ఎస్‌ను నమ్ముదామా? లేదా కొత్త కథలు చెబుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్ముదామా? అంటూ ఎమ్మెల్సీ కవిత ప్రజల నుద్దేశించి ప్రశ్నించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా, నందిపేట్ మండలంలోని మున్నూరు కావు ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ రెండు పార్టీలు ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించవని, పదిసార్లు అవకాశం ఇస్తే ఏమీ చేయని కాంగ్రెస్... ఒక్క అవకాశం ఇవ్వాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యం తెలంగాణ ప్రజల బాగు కోసం ఆలోచించే సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీసీల సమస్యలపై అఖిల పక్ష సమావేశం

**● వారి పథకాల్లో కోత పెట్టేందుకే కులగణన పేరుతో సర్వే ● తెలుగుదేశంతోనే బీసీలకు గుర్తింపు**
**● బీసీలకు తెలుగుదేశం పార్టీ సొంత ఇల్లు వంటిది ● టీడీపీ తరపున హాజరైన అచ్చెన్నాయుడు, బుద్ధా వెంకన్న, కొల్లు రవీంద్ర ● సీపీఐ రామకృష్ణ, జనసేన తరపున పోతిన మహేశ్ హాజరు**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై విజయవాడలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, రౌండ్ టేబుల్ సమావేశం ఇన్చార్జి బుద్ధా వెంకన్న, టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, సీపీఐ రామకృష్ణ, జనసేన నేత పోతిన మహేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నా ఎస్సీలు, నా బీసీలు అంటున్న జగన్ ఏంచేశారు? దళితులు, బీసీలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు? దాడులపై ఏ ఒక్క బీసీ మంత్రి అయినా స్పందించారా? రాష్ట్రాన్ని ఐదుగురు వ్యక్తులకు ధారాదత్తం చేశారని విమర్శించారు. బుద్ధా వెంకన్న మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం బీసీలను చూసి ఓర్వలేకపోతోంది. ఇవాళ్టి కార్యక్రమంలో అచ్చెన్నాయుడికి గద బహూకరించాం. ఎందుకంటే చంద్రబాబు చేస్తున్న పోరాటానికి హనుమంతుడిలా వెంట ఉండి సాయపడుతున్నాడు. ఉత్తరాంధ్ర నుంచి ఇటు చిత్తూరు వరకు వైసీపీ శ్రేణులను తరిమి తరిమి కొడతాడని ఆయనకు గద ఇచ్చామన్నారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బీసీలను మోసగించేందుకే వైసీపీ సామాజిక బస్సు యాత్ర చేపడుతోంది. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బీసీలు బుద్ధి చెబుతారన్నారు. సీపీఐ రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ–జనసేన కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నా. అదే సమయంలో సీపీఐ–సీపీఎం కూడా అసెంబ్లీలో ఉండాలి. ప్రశ్నించే గొంతుకలు ఉన్నప్పుడే అధికార పక్షం సక్రమంగా నడుస్తుంది. వైసీపీని నడిపించే నలుగురు కీలక నేతలు జగన్ సామాజిక వర్గానికి చెందినవారే. రాష్ట్రంలో పేరుకు మాత్రమే సామాజిక న్యాయం ఉంది. రాష్ట్ర ఆదాయాన్ని కొల్లగొట్టిన వీళ్లు ఇప్పుడు సామాజిక సాధికార యాత్ర అంటున్నారన్నారు. పోతిన మహేశ్ మాట్లాడుతూ జగన్ ముమ్మాటికీ బీసీ ద్రోహి. బీసీలపై వైసీపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లను జగన్ తీసేశారన్నారు.

## ఎన్నికల సమయంలో బీసీల జపం

**ఏపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీల ఓట్లను వైసీపీ ప్రభుత్వం తొలగించి, వారి పథకాల్లో కోత పెట్టేందుకే కులగణన పేరుతో సర్వే చేస్తోందని ఏపీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం బీసీల సమస్యలపై విజయవాడలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు మళ్లీ బతికి బట్టకట్టాలంటే తెలుగుదేశం పార్టీ ఒక్కటే ప్రత్యామ్నాయం. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయిన నాటి నుంచీ బడుగు బలహీన వర్గాలపై దమన కాండ జరుగుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోందో దేశమంతా ఓసారి చూడాలని అచ్చెన్నాయుడు అన్నారు. కుంభకర్ణుడు గాఢ నిద్ర వదిలినట్లు ఎన్నికల సమయంలో జగన్ నిద్ర లేచి బీసీల జపం చేస్తున్నాడు.

## జనసేనతో కలిసే ఎన్నికలకు

**● ఏపీలో కుంభకోణాలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచింది**
**● రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంసక రాజకీయాలు నడుస్తున్నాయి**
**● నెల్లూరులో మీడియాతో మాట్లాడిన పురంధేశ్వరి**



నెల్లూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం దారుణమన్నారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోంది. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ లేదు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు ఇవ్వడం లేదు. రోడ్ల పరిస్థితిపై సోషల్ మీడియాలో జోకులు వస్తున్నాయి. రైతులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి అన్నారు.

## ఏపీలో ఎస్సై నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఎస్సై నోటిఫికేషన్పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. నియామకాల్లో అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఎత్తు అంశంలో అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, గతంలో అర్హులైన వారిని, ప్రస్తుతం అనర్హులుగా ప్రకటించారని పిటిషన్ వేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. బాధితుల తరపున న్యాయవాది జడ శ్రావణ్కుమార్ వాదనలు వినిపించారు. గతంలో అర్హులైన వారు ప్రస్తుతం అనర్హులు ఎలా అవుతారని పోలీసు నియామక బోర్డును హైకోర్టు ప్రశ్నించింది. నియామక ప్రక్రియను నిలువుదల చేయాలని పిటిషనర్ తరవు న్యాయవాది కోరగా ఆ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ధర్మాసనం ఎస్సై నోటిఫికేషన్పై స్టే విధించింది.

# అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ పుస్తక ఆవిష్కరణ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్మోహనంఅభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్ అనే పుస్తకాన్ని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి మరియు ప్రముఖ రచయిత, జర్నలిస్టు విజయార్కెచే రచించబడిన ఈ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించిన తదుపరి వారిని దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిభా విశేషాలను, చాతుర్యాన్ని, ఆలోచనా దోరణిని, పరిపాలనా తీరును, వ్యక్తిత్వం, పట్టుదల తదితర అన్ని విషయాలను ఎంతో కూలంకషంగా అద్యయనం చేయడమే కాకుండా ఆ విషయాలను సరళంగా అందరికీ అర్థమయ్యే విధంగా అంశాల వారీగా గ్రంథస్థం చేయడం ఎంతో ప్రతిభాపాఠవాలతో కూడుకున్న విషయమని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుచున్న పాలనా, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి తీరును 49 అధ్యాయాల్లో సవివరంగా ఈ పుస్తకంలో చాలా చక్కగా వివరించారన్నారు. ఏ రంగంలోనైనా సమర్థవంతంగా పనిచేసే వ్యక్తులను చూడటం సామాన్యమైన విషయమని, అయితే అలా చూసిన విషయాలను గ్రంథస్తం చేసి ఇతరులు చదివి ఆ విషయాలను అర్థం చేసుకునే విధంగా అవకాశం కల్పించడం అనేది ఒక గొప్ప ప్రయత్నమన్నారు. ఈ దిశలో 75 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం పరిపాలనలో అనేకమైనటు వంటి కొత్త ఒరవడులను, విధానాలను రాజ్యాంగ బద్దంగా అమలు చేస్తున్నటు వంటి ఒక ముఖ్యమంత్రి గురించి ప్రస్తుత, భావి తరాలు తెలుసుకునేందుకు రచించిన ఈ పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైనటు వంటి ప్రభుత్వ అధినేత ఆలోచనా ధోరణి, ఈ ప్రభుత్వ హయాంలో అమలు అవుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను భావితరాల వారు తెలుసుకునే అవకాశం ఈ పుస్తకం ద్వారా కలిగిందన్నారు. ఒక వ్యక్తిని అనేక కోణాల్లో పరిశీలించడం అనే విషయం అందరికీ సాధ్యం కాదు, రాష్ట్రాన్ని పాలించే ఒక వ్యక్తి గురించి, అతని విధానాలు, నిర్ణయాలు, సంకల్పం, దాని వెనుక నున్న భావజాలం, రాజ్యాంగబద్ధమైన విషయాలను పట్టుదలతో ప్రజాస్వామ్యంలో అమలుచేస్తున్న ఒక నాయకుని గూర్చి సమగ్రంగా అధ్యయనం చేసిన వారు మాత్రమే గ్రంథస్థం చేయగలరన్నారు. అటువంటి ప్రతిభావంతమైన పనిని డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, విజయార్కె చేశారని అభినందించారు. పుస్తక రచయితల్లో ఒకరైన డా.తాటికొండ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో పలు రంగాల్లో వినూత్న సంస్కరణలను అమలు పర్చారని ప్రశంసించారు. విద్య, వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకు రావడమే కాకుండా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు పర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషి, ప్రజల అభిప్రాయాలను వివిధ వర్గాల ద్వారా సేకరించిన విషయాలను జోడిస్తూ ఎంతో విశ్లేషణాత్మంగా రచించబడిన ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ బోర్డు మెంబరు చంద్రశేఖర్ రెడ్డి ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి

**ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఓటర్ లిస్ట్ కన్నా వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల లిస్టు ఎక్కువగా ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైపల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లుగా టీడీపీ నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారని, ఇంకా కేసులు పెట్టి ఏం పీకుతారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాడిరైతుల ప్రగతికి కృషి చేసే నరేంద్ర రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. సంఘం డెయిరీని అక్రమించుకోవాలని ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. అది ఫలించకపోవడంతోనే దింపుడు కళ్ళం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కోసం ఆత్మాహుతికి పాల్పడే నాయకులు, కార్యకర్తలు టీడీపీ సొంతం. అలాంటి వారు అక్రమ హత్యాయత్నం కేసులకు భయపడతారా జగన్ రెడ్డి మీకు ఇంకా 5 నెలలే ఉంది ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి. ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రం నుంచి తన్ని తరుముతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## ఏపీలో 187 పనులకు రూ. 1,045.44 కోట్లు మంజూరు



దేవరాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని 187 అభివృద్ధి పనులకు రూ. 1,045.44 కోట్లుని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేశారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడించారు. తారువలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జీ.ఓ.నం: 788 ప్రకారం ఈ పనులకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి పరిపాలన ఆమోదం లభించిందన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. తమ శాఖకు చెందిన 115 రోడ్ల విస్తరణ చెయ్యడానికి రూ. 576.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే శాఖకు చెందిన 72 వంతెనల నిర్మాణానికి రూ.469.29 కోట్లు మంజూరు చేశామన్నారు. 115 రోడ్లు విస్తరణ వల్ల 916 కిలోమీటర్ల మేర రోడ్లు బాగుపడతాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ స్వరాజ్య యోజన పథకం ఫేజ్–3 కింద మంజూరైన ఈ పనులకు అయ్యే వ్యయంలో కేంద్రం తమ వాటా కింద 60 శాతం భరించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 40 శాతం భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఒకే సారి ఇన్ని రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ రోడ్ల పనులతో పాటు వంతెనల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రహదారి కష్టాలు తీరుతాయన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

## చంద్రబాబు మెడికల్ రిపోర్ట్‌పై అనుమానాలు... ఎందుకీ డ్రామాలు?



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : మానవతా దృక్పథంతో కోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇచ్చిందని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం ఆయన పలాసలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు న్యాయ వాదులు అఫిడవిట్, మెడికల్ రిపోర్టు దాఖలు చేసి బెయిల్ పొడిగించాలని కోర్టుని కోరారని, చంద్రబాబు నిప్పు అని క్వాష్ పిటిషన్ వేశారు తప్ప, ఎక్కడా తప్పు చేయలేదని ఎక్కడా చెప్పలేదన్నారు. చంద్రబాబు జైలులో ఉన్నన్నాళ్లు జనం చచ్చిపోతున్నారని పచ్చ మీడియా వార్తలు రాసింది. చనిపోయిన వాళ్లని ఓదార్చుతామని, నిజం గెలవాలని భువనేశ్వరి యాత్ర చేపట్టారు. బయటకు వచ్చాక యాత్ర ఎందుకు ఆపేశారు? అంటూ మంత్రి ప్రశ్నించారు. చంద్రబాబు బెయిల్ డ్రామాలపై నిజం గెలవాలని మేమూ డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబు మెడికల్ రిపోర్టు ఒక డాక్టర్గా పరిశీలించాను. చంద్రబాబు గుండె సైజ్ పెరిగిందని ఏఐజీ ఆస్పత్రి రిపోర్ట్ ఇచ్చింది. గుండె జబ్బులు ఉన్నాయన్న ఈ రిపోర్ట్ ప్రకారం చంద్రబాబుకి ఏ డాక్టర్ కూడా కన్ను ఆపరేషన్ చేయరు. బెయిల్ కోసం ఇన్ని డ్రామాలు ఎందుకని మంత్రి అప్పలరాజు ప్రశ్నించారు. సిటీ కాల్షియమ్ స్కోర్ 1611కి పెరిగి, ప్రమాదమని రిపోర్టో ఉన్నప్పుడు కన్ను ఆపరేషన్ ఏ డాక్టర్ చేయరు. బెయిల్ పొడిగించుకోవడానికి ఈ మెడికల్ రిపోర్ట్ స్టోరీ అల్లుతున్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం గుండెకు మెయిక్టమీ, బైపాస్ సర్జరీ చేశాకే కన్ను ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. మెడికల్ రిపోర్ట్లో మందుల ప్రిస్క్రిప్షన్ ఎక్కడా రాయలేదు. ఏంజియోగ్రామ్ రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు. బెయిల్ పొడిగించుకోవడానికి టీడీపీ ఆఫీస్లో మెడికల్ రిపోర్ట్ తయారు చేసి కోర్టుకి ఇచ్చారని మంత్రి సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**● అజెండాలే ప్రాతిపదిక ● గెలుపు కోసం బహుముఖ వ్యూహాలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల పోరు హోరాహోరిగా కొనసాగుతున్నది. కాంగ్రెస్ మరియు అధికారపక్షమైన బి.ఆర్.ఎస్ నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడుతున్నాయి. వాస్తవానికి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి పదేళ్లు కావస్తోంది. రాష్ట్రంలో మూడోసారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ రెండు ఎన్నికల్లో నల్లేరు నడకగా సాగిపోయిన అధికార బీఆర్ఎస్ మరోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ప్రతి గా కొత్త అజెండాతో ఓటర్ల ముందుకు నయా పంథా లో వచ్చేందుకు విపక్ష కాంగ్రెస్ తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ నేపథ్యంలో మరో 13 రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు రంగం సిద్ధమవుతోంది.తెలంగాణ ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు అంత నమ్మకాలు లేవు. అంతే కాదు, ఈసారి బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ పోరు తప్పదన్న అంచనాల్లోనే ఉన్నారు. కానీ కర్నాటకలో కాంగ్రెస్ గెలువు తర్వాత ఆ నమ్మకాలు పటాపంచలు అయ్యాయి. అంతే కాకుండా కాంగ్రెస్ కు గెలిచే సత్తా ఉందని, అదీ పాజిటివ్ అజెండాతో ఇప్పటికే కాంగ్రెస్ గెలవగలదనే భరోసాను కర్నాటక ఫలితాలు ఇచ్చాయి. ముఖ్యంగా విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా కర్నాటకలో కాంగ్రెస్ చేసిన పోరుకు జనం మద్దతు లభించడంతో ఆ ప్రభావం తెలంగాణపై గట్టిగానే పడింది. తెలంగాణలో అప్పటికే బీజేపీ విద్వేష రాజకీయాలు మొదలుపెట్టడం, కాషాయ పార్టీకి అధికారం లభిస్తే ఏ జరుగుతుందో ఇక్కడి ప్రజలకు స్పష్టత ఉండటంతో ఈసారి ఎన్నికల్లో ఆ పార్టీని పక్కనబెట్టేశారు. అయితే దాని స్థానంలో మరో పార్టీ బలమైన ప్రతిపక్షంగా రావాలి కాబట్టి ఓటర్లు కాంగ్రెస్ వైపు చూడటం మొదలుపెట్టారు. ఈ పరిస్థితిని కాంగ్రెస్ కూడా ఊహించలేదు. కానీ అందివచ్చిన పరిస్థితిని సొమ్ము చేసుకునేందుకు రంగంలోకి దిగింది. కర్నాటకలో కాంగ్రెస్ గెలువును పదే పదే ప్రస్తావిస్తూ తెలంగాణను కూడా గెలవబోతున్నామని ఆ పార్టీ నేతలు చెప్పుకోవడం మొదలుపెట్టేశారు. అదీ భారత్ జోడో యాత్ర తర్వాత జరుగుతున్న ఎన్నికలు కూడా కావడతో రాహుల్ గాంధీపై పాజిటివ్ అభిప్రాయం ఏర్పడింది. అది క్రమంగా పాజిటివ్ అజెండాగా కూడా బలపడుతూ వచ్చింది. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణపైనా ఆ ప్రభావం గట్టిగానే పడుతుందనే అంచనాకు వచ్చిన కేసీఆర్ తిరిగి తన పాత సెంటిమెంట్ ను ప్రయోగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.కాంగ్రెస్ ఏ కర్నాటక హామీలతో విజయం సాధించామని చెప్పుకుంటుందో వాటి డొల్లతనాన్ని జనాల్లోకి తీసుకెళ్లేందుకు విపరీతంగా ప్రయత్నం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం ఎక్కడికక్కడ వాటిని అడ్డుకుంటోంది.ఫైనల్ గా కర్నాటక అజెండాతో తెలంగాణ ఎన్నికల్ని కూడా గెలవాలని భావిస్తున్న కాంగ్రెస్ అజెండా సెట్టర్ గా మారిపోయింది. దీంతో జనంలో నుంచి కర్నాటక అజెండాను తీసేసేందుకు కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అది జరిగితే కానీ బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు లేవని గ్రౌండ్ నుంచి అందుతున్న సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆ దిశ గానే అధికార పార్టీ ఎన్నికల యుద్ధాన్ని ప్రారంభించింది.

# డిసెంబర్ 3 తరువాత మరో శుభవార్త చెబుతారు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మంచిగా నడిచే ప్రభుత్వాన్ని.. ప్రగతిలో దూసుకెళ్తోన్న రాష్ట్రాన్ని ఎవరు పడితే వారి చేతుల్లో పెడదామా? ప్రజలు ఆలోచించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకవైపు కాంగ్రెస్.. మరోవైపు భాజపా నేతలు ఢిల్లీ నుంచి రాష్ట్రానికి వస్తున్నారని.. వారందరి అజెండా ఒక్కటేనన్నారు. ఎలాగైనా కేసీఆర్ గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంత మంది వచ్చినా సరే.. భారాస మాత్రం రాష్ట్ర ప్రజల మీదే భారం వేసి ముందుకెళ్తోందన్నారు. మంచిర్యాల జిల్లా ఖానాపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన కేటీఆర్.. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో 46 లక్షల మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు వస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో కేవలం 29 లక్షల మందికి మాత్రమే పింఛన్లు వచ్చేవి. బీడీలు చేసే అక్కా చెల్లెళ్లను గతంలో ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాకనే కదా.. రూ. 2వేలు పింఛన్ ఇస్తున్నారు. తెలంగాణ సాధించుకున్నాం కాబట్టే.. మన డబ్బులు మనం తీసుకుంటున్నాం. రైతు బీమా, రైతు బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్.. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటున్నాం. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు మేనమామలా.. కేసీఆర్ అండగా ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో సర్కారు దవాఖానాకు వెళ్లను బాబోయ్ అని అనేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. వెళ్తే.. ప్రభుత్వ ఆస్పత్రికే వెళ్తామని ప్రజలు అంటున్నారు. తాగు నీరు, సాగు నీరు, కరెంటు, సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ బ్రహ్మాండంగా అభివృద్ధి బాటలో ముందుకెళ్తున్నాం. నీరు, కరెంటుతో పాటు అనేక సమస్యలు పరిష్కరించిన భారాస మాకేం చేస్తుందని తెలంగాణ ఆడబిడ్డలు అడు గుతున్నారు. అత్తలకు పింఛన్లు వస్తున్నాయి. మరి మా సంగతి ఏంట ని కోడళ్లు ప్రశ్నిస్తున్నారు. అందుకే డిసెంబర్ 3 తర్వాత కోడళ్ల కు కేసీఆర్ శుభవార్త చెబుతారు. 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరి కోసం కొత్త పథకాన్ని అమలు చేస్తాం. దాని పేరు సౌభాగ్య లక్ష్మి. నెల కు రూ. 3వేలు మీ ఖాతాల్లో వేస్తాం. ఖానాపూర్‌లో మీరు వేసే ఓటు జాన్సన్‌కు కాదు.. కేసీఆర్‌కు వేస్తున్నట్లే భావించాలి అని కేటీఆర్ కోరారు.

## అందరికీ అలా కలసి వస్తుందా ఏంటి?

**పురంధేశ్వరిపై విజయసాయి విమర్శలు**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత లోక్ సభ ఎన్నికల్లో పురందేశ్వరి విశాఖ స్థానం నుంచి పోటీ చేశారని, కానీ 20 పోలింగ్ బూత్ లలో ఆమెకు ఒక్క ఓటు కూడా పడలేదని వెల్లడించారు. మరో 40 పోలింగ్ బూత్ లలో 10 కంటే తక్కువ ఓట్లే పడ్డాయని వివరించారు. అయినా ఆమె రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు అయ్యారని, అందరికీ అలా కలిసి వస్తుందా ఏంటి? అంటూ విజయసాయి ఎద్దేవా చేశారు. కాషాయ పార్టీకి నాయకత్వం వహిస్తూ పచ్చ పార్టీకి కాపలా కాయడం ఆమెకు మాత్రమే సాధ్యమని చురక అంటించారు.

## విషప్రచారం చేస్తే వాస్తవాలు మరుగున పడవు

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తాడేపల్లి ప్యాలెస్లో కూర్చొని పిచ్చికూతలు కూసే గొట్టంగాళ్లకు, అవినీతి పత్రికకు సమాధానం చెప్పాల్సిన అవసరం తమకుగానీ, తమ పార్టీకి లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూసాక్షి విషవు కథనాలు ప్రచురిస్తేనో, జగన్ రెడ్డి అతని దోపిడీ ముఠా నోళ్లేసుకుని విప్రచారం చేస్తేనో వాస్తవాలు మరుగున పడిపోవన్నారు. తెలుగుదేశం పార్టీ కి వచ్చే విరాళాల సొమ్ము లెక్కలు, కార్యకర్తల సంక్షేమానికి వెచ్చిస్తున్న ప్రతిపైసా వివరాలు ఎన్నికల కమిషన్కు, ఇన్కంటాక్స్కు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని స్పష్టం చేశారు.

## ధూళిపాళ్ల నరేంద్రపై హత్యాయత్నం కేసు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పై హత్యాయత్నం కేసు నమోదైంది. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం వాసి మునునూరి రాము ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీన సంగం డెయిరీ వద్ద తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారు. పాల విక్రయానికి సంబంధించి బోనస్ 14 శాతం ఇవ్వలేదని రాము ఆందోళన వ్యక్తం చేశాడు. డెయిరీ వద్దకు మాట్లాడదామని పిలిచి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాడిలో తమ మూడు కార్లు ధ్వంసం అయ్యాయని ఫిర్యాదు చేశారు. కర్రలు, హాకీ స్టిక్స్తో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రాము ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. ధూళిపాళ్ల నరేంద్రను 14 వ నిందితునిగా ఎఫ్ఐఆర్లో పోలీసులు పేర్కొన్నారు.



## పార్టీల ప్రచారాలకు కలసివస్తోన్న

# వనభోజనాలు

## ఓటర్ల కోర్కెలు తీర్చడం కోసం సన్నాహాలు

## పనిలో పనిగా ఎన్నికల ఖర్చులు తప్పించే యత్నాలు



సంస్కృాఎతి, సంప్రదాయాల్లో భాగంగా ప్రకృతి ఆరాధనకు మనం పెద్దపీట వేస్తాం. రుతువులను బట్టి మనకు పండుగలు, పబ్బాలు వస్తాయి. కార్తీక మాసంలో అయినవారితో కలిసి అడవులు, చెట్లు, పుట్టలు, గుళ్లూ, గోపురాలకు వెళ్లి సరదాగా గడిపి, కమ్మని భోజనం కడుపునిండా తినడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కార్తీకమాసంలో ఆధ్యాత్మిక చింతనతో పాటు నలుగురిని ఒక చోటికి చేర్చేందుకు పెద్దలు ఏర్పరచిన వనభోజనాలు..రాను రాను కుల వనభోజనాలుగా రూపాంతరం చెందాయి. అక్కడ కుల సంఘాల చర్చలతో పాటు రాజకీయ పార్టీలు కూడా ఆయా కులసంఘాల మద్దతు కోసం ఈ వనభోజనాలను స్పాన్సర్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఎన్నికల కాలం కావటంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీగా వనభోజనాలకు ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో అందరినీ సంతృప్తి పరిచేందుకు దగ్గరి దారిగా ఈ వనభోజనాలను మార్చుకునేందుకు తయారవుతున్నారు. అటు అన్నదానంతో పాటు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నారని తెలుస్తోంది. ఇటు తమ ప్రచారానికి కూడా ఇదే మధ్యేమార్గంగా భావిస్తుండటం విశేషం. సామాజికవర్గాలు వన భోజనాల మాటున తమసత్తా చాటేందుకు భారీ సన్నాహాల్లో ఉన్నాయి. ఎప్పటిలాగే రాజకీయంగా తమకు ప్రాధాన్యత లభించేలా జాగ్రత్త పడుతున్నారు. అలాగే వివిధ సామాజికవర్గాలు తమ సత్తా చాటేందుకు కృషి చేస్తున్నాయి

ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతల కనుసన్నల్లో జరుగుతున్న వనభోజనాలు రాజకీయ రంగు పులుముకున్నాయి. ఏటా కార్తీకమాసంలో గోదావరి జిల్లాల్లో వన సమారాధనలు భారీగానే జరుగుతుంటాయి. ఆయా కులసంఘాల ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలను నిర్వహిస్తుంటాయి. అయితే 2023 తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తుండటంతో కార్తీక వన సమారాధనలు మాటున ప్రధాన రాజకీయ పార్టీలు నూతన సమీకరణలకు శ్రీకారం చుట్టాయి. ముఖ్యంగా ప్రధాన కులసంఘాలు వెనుక ఉండి బలాబలాలను ప్రదర్శిస్తున్నాయి. దీంతో కార్తిక మాస వనభోజనాలు. కుల సమావేశాలకు నేతలు సిద్ధమవుతున్నారు. కార్తీక మాసంలో వనభోజనాలకు వెళ్లడం సంప్రదాయంగా వస్తుంది. సాధారణంగా స్నేహితులు, బంధువులు కలసి వనభోజనాలకు వెళ్లి వస్తుంటారు. కార్తీక మాసంలో అందరూ కలుసుకుని తమ కుటుంబ సమస్యలను చెప్పుకోవడానికి వీటిని వేదికలుగా ఉపయోగించుకుంటారు. ఎక్కువ మంది ఈ వనభోజనాలతో ఆత్మీయ కలయికలుగా వాడుకుంటారు. అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ నియోజకవర్గం పరిధిలో ఈ వన భోజనాల ఏర్పాట్లకు రెడీ చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీల నేతలు కులాల వారీగా జరుగుతున్న వన సమారాధనల వెనుక కీలక భూమిక పోషిస్తున్నారు. జిల్లాలో ఓటు బ్యాంకును తీవ్రంగా ప్రభావితం చేయగలిగిన సామాజికవర్గాలపై ప్రధాన రాజకీయ పార్టీలు దృాఎష్టి సారించాయి. వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న వన సమారాధనలను పరిశీలిస్తే ఆయా రాజకీయ పార్టీలు వెనుక ఉండి నడిపిస్తున్నట్టు స్పష్టమవుతోంది.



### ఫామ్ హౌస్ లు బుక్ చేసిన పార్టీల నేతలు

ఈసారి కార్తీక మాసంలో తెలంగాణ ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు పార్టీల అభ్యర్థులు వన సమారాధన పేరిట ఇప్పటికే కొన్ని ఫామ్ హౌస్లను బుక్ చేసుకుంటున్నాయి. అక్కడ కులాల వారీగా సమావేశాలు పెట్టి తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. అభ్యర్థుల వ్యయం కూడా ఇందులోకి రాదు. సామూహిక సమావేశాలు కావడం, సంప్రదాయం కావడంతో ఎన్నికల లెక్కల నుంచి తప్పించుకోవచ్చు. మంచి భోజనంతో పాటు అన్ని రకాల వస్తువులు బహుమతులుగా ఇచ్చేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. రిసార్టను ముందుగానే. నగర శివార్లలో ఉన్న రిసార్టు ను కొందరు రాజకియ నేతలు ముందుగానే బుక్ చేసుకున్నట్లు సమాచారం. వారి పేరు మీద కాకుండా తమ ముఖ్య అనుచరుల పేర్లపై ఈ రిసార్టన బుక్ చేసుకున్నారు. వచ్చిన వారందరికీ నాన్ వెజ్, వెజ్ తో రుచికరమైన భోజనాలు అందించేందుకు క్యాటరింగ్ వారిని కూడా అడ్వాన్స్ లు ఇచ్చి మరీ బుక్ చేసుకుంటున్నారు. సామాజికవర్గం ఓట్లను తమకు అనుకూలంగా రాబట్టు కోవడం కోసం అభ్యర్థులు ఈ ప్రయత్నాలు జోరుగా ప్రారంభించారు.

### ఎన్నికల సంఘం నుండి తప్పించుకునేందుకు

ఎన్నికల వ్యయం నుంచి కుల సమావేశాలు, కార్తీక వన భోజనాలపై కెమెరాల కన్ను ఉండదు. గుట్టు చప్పుడు కాకుండా ఖర్చు తమ నెత్తిన పడకుండా చేసే వీలుంది. పైగా అందరూ ఒకచోట చేరితే తాము తిరగకుండా ప్రచారం చేసుకునే వీలుంటుంది. కేవలం సామాజికవర్గాల వారీగా మాత్రమే కాకుండా కాలనీల వారీగా కూడా ఈ వనభోజనాలను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నారు. కార్తీక మాసం రావడంతో ఈ ఎన్నికలు అభ్యర్థులకు ప్లస్ గా మారాయి. ఎక్కువ మంది నాన్ వెజ్ తినకపోవడం కూడా తమకు కలసి వస్తుందని అంటున్నారు. మొత్తం మీద అభ్యర్థులు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్టకుండా తమ ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు. వచ్చే ఆదివారం కార్తీక వనభోజనాల పేరిట పెద్దయెత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### సెటిలర్స్ ఓట్లు తీవ్ర ప్రభావం

కార్తీక మాస వనభోజనాలు సీమాంధ్ర ప్రాంతం నుండి హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గాల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కార్తీక మాసం సందర్భంగా సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు కార్తీక మాసంలో తప్పనిసరిగా కార్తీకమాస వనభోజనాలు నిర్వహిస్తారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కూకట్ పల్లి, శేరి లింగంపల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజ్ గిరి, ఉప్పల్, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పటాన్ చెరువు లతోపాటు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో సీమాంధ్ర ప్రాంతం నుండి వలస వచ్చి ఉంటున్న వారు గెలుపు ఓటములను ప్రభావితం చేసే అవకాశం ఉంది. దాంతో కార్తీకమాస వనభోజనాలు రాజకీయ పార్టీ నేతలు ఏర్పాటు చేయడం పరాపాటి గా మారింది. అయితే ఎన్నికల సందర్భంగా కార్తీక మాస వనభోజనాలు ఏ పార్టీకి మేలు జరుగుతుందో ఎంతమంది అభ్యర్థులను గెలిపిస్తుందో ఎదురుచూడాల్సిందే.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**



### పార్టీల వారీగా విడిపోయిన కుల సంఘాలు

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలకు కార్తిక మాసం రావడంతో వనభోజనాలు రాజకీయ పార్టీలు కుల సంఘాల ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు ఉచితంగా కార్తిక మాస వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఫలానా సామాజికవర్గం అంతా తమ వెనుకే నడుస్తోందన్న సంకేతాలను ప్రజల్లోకి పంపేందుకు రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ విధంగా పవరికి వారు ఫలానా కులం మద్ధతు తమ పార్టీకే ఉందనే ప్రచారంలో సాగుతున్నాయి. అయితే ఇదే అదనుగా ఆయా సామాజికవర్గాలు ప్రధాన రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తమ వాణిని వాడివేడిగా వినిపిస్తున్నాయి. రాజకీయంగా అనేక మార్పులకు ప్రస్తుత తరుణం కీలకం కావడంతో ప్రాధాన్యత కోసం ఆయా రాజకీయ పార్టీలపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చేందుకు కుల సంఘాలు సిద్ధమవుతున్నాయి. దీంతో పలు రాజకీయ పార్టీ నేతలు ఇప్పటికే ఫంక్షన్ హాల్స్ బుక్ చేసేసారు. కార్తీక మాస వనభోజనాలు నిర్వహించేందుకు గతంలో కులంలోని అందరూ ఏకమై పార్టీలకు, రాజకీయాలకతీతంగా నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న తరుణంలో కుల సంఘాలు సైతం విడిపోయి ఒక వర్గం ఒక పార్టీకి మరో వర్గం మరో పార్టీకి వనభోజనాల ముసుగులో మద్దతు తెలపడంతో ఓటర్లు కన్ఫ్యూజ్ లో పడే పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ రాజకీయ పార్టీల నాయకులు మాత్రం ఎన్నికల సందర్భంగా నిర్వహించే కార్తీక వనభోజనాలకు స్పాన్సర్ చేస్తూ ఆ కులాల ఓట్లు తమకే గంప గుత్తగా పడుతాయన్న ధీమాలో ఉన్నారు.





## రోహిత్ శర్మ టాస్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడన్న పాక్ మాజీ ఆటగాడు


### మండిపడ్డ వసీం అక్రమ్

లాహోర్ : భారత్ ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టేసరికి ఆ దేశ మాజీ క్రికెటర్లు టీమిండియాపై కుత్సిత బుద్ధితో వ్యాఖ్యలు చేస్తున్నారు. టీమిండియా ఆడే మ్యాచ్‌లలో ప్రత్యర్థి జట్లకు ఒక విధమైన బంతి ఇస్తూ, టీమిండియాకు అదనపు పూత ఉన్న బంతి ఇస్తున్నారని పాక్ మాజీ ఆటగాడు హసన్ రజా వ్యాఖ్యానించడం విదితమే. రజా కోవలోనే మరొక పాక్ మాజీ ఆటగాడు సికిందర్ భక్త్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ టాస్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నాడని ఆరోపించాడు. రోహిత్ శర్మ టాస్ వేసేటప్పుడు నాణెం దూరంగా పడేలా విసురుతున్నాడని, దానితో ప్రత్యర్థి కెప్టెన్లు వెళ్లి ఆ నాణెం బొమ్మ పడిందో, బొరుసు పడిందో తెలుసుకునే వీలు లేకపోతోందని భక్త్ ఆరోపించాడు. టాస్‌ను పర్యవేక్షించే ఐసీసీ అధికారులను కూడా మేనేజ్ చేస్తున్నారని ఆరోపించాడు. దాంతో ప్రతిసారీ టాస్ నిర్ణయం టీమిండియాకు అనుకూలంగా వస్తోందని సూత్రీకరించాడు. సికిందర్ భక్త్ వ్యాఖ్యలపై పాక్ స్వింగ్ దిగ్గజం వసీమ్ అక్రమ్ స్పందించాడు. భక్త్ వాదనలు దారుణంగా ఉన్నాయని అభి ప్రాయపడ్డాడు. 'టాస్‌కు ఉపయోగించే నాణెం కచ్చితంగా ఇంత దూరంలోనే పడాలి అని ఎవరు చెప్పగలరు? టాస్ వేసిన నాణెం ఒక మ్యాట్‌పై పడుతోందని అంటున్నారు. ఆ మ్యాట్ స్పాన్సర్‌షిప్ కోసం ఉపయోగిస్తుంటారు. ఇటువంటి చెత్త వ్యాఖ్యలు వినలేక పోతున్నాను. అసలు ఇటువంటి వ్యాఖ్యలపై స్పందించడం కూడా అనవసరం' అని అక్రమ్ పేర్కొన్నాడు. పాక్ మాజీ సారథులు మొయిన్ ఖాన్, షోయబ్ మాలిక్ కూడా సికిందర్ భక్త్ ఆరోపణలను ఖండించారు. ఒక్కో కెప్టెన్ ఒక్కో శైలిలో టాస్ వేస్తుంటారని మొయిన్ ఖాన్ తెలిపాడు. దీనిపై చర్చించడం కూడా దండగేనని షోయబ్ మాలిక్ అన్నాడు.

# 2003 వరల్డ్ కప్ ఫైనల్‌లో ఏమి జరిగింది?







● ఆ ఒక్క తప్పు ఇప్పుడు చేయవద్దు ● రేపు భారత్, ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ కప్ ఫైనల్ ● అభిమానులకు గుర్తుకొస్తున్న 2003 ఫైనల్ ఓటమి
● 20 ఏళ్ల క్రితం చివరి మెట్టుపై బోల్తా పడిన భారత్

అహ్మదాబాద్ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ఫైనల్‌లో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం గ్రాండ్ ఫినాలే జరగనున్నది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఇరవై ఏళ్ల కిందటి ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. 2003లోనూ ఈ రెండు జట్లే ఫైనల్ చేరాయి. అప్పటి మ్యాచ్‌లో గెలిచిన ఆస్ట్రేలియా కప్పును ఎగరేసుకుపోగా టోర్నీ మొత్తం అద్భుతంగా ఆడిన భారత్ చివరి మెట్టుపై బోల్తా పడింది. మెగా ఫైనల్‌కు ముందు 2003 ఫైనల్‌లో ఏమి జరిగింది అంటే... 2003 వరల్డ్ కప్ టోర్నమెంట్ సౌతాఫ్రికాలో జరిగింది. ఇప్పటిలా వరల్డ్ కప్ అక్టోబర్, నవంబర్ నెలలో జరగలేదు. పిల్లలకు ఎగ్జామ్స్‌కు సన్నద్ధమయ్యే ఫిబ్రవరి- మార్చి నెలల్లో జరిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ మ్యాథ్స్ సెకండ్ పేపర్‌కు ముందు అంటే మార్చి 23న ఆదివారం ఫైనల్ జరిగింది. అయితే, ఆ టోర్నీకి, ఇప్పుడు జరుగుతున్న వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు అనేక పోలికలు ఉన్నాయి. వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో విరాట్ కోహ్లి టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్న సంగతి విదితమే. అప్పటి టోర్నీలో సచిన్ టెండుల్కర్ టాప్ స్కోరర్. ఆ టోర్నీలో 673 పరుగులు చేసిన సచిన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సచిన్ రికార్డ్ క్రియేట్ చేశాడు. 20 ఏళ్ల తరువాత ఈ ఎడిషన్‌లో సచిన్ రికార్డును కోహ్లి (ఫైనల్ ముందు 711 రన్స్) బ్రేక్ చేశాడు. ఆ టోర్నీ మొత్తంలో భారత్ రెండు మ్యాచ్‌లలోనే ఓడింది. ఒకటి లీగ్ దశలో, మరొకటి ఫైనల్‌లో. ఆ రెండూ ఆస్ట్రేలియా చేతిలోనే. ఇప్పుడు ఇందుకు విరుద్ధమైన పరిస్థితి ఉండడం, సొంత గడ్డ మీద టోర్నీ జరుగుతుండడం భారత్‌కు కలసి వచ్చే అంశం. 2003 వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో భారత్ చేసిన అతిపెద్ద తప్పిదం టాస్ గెలవగానే కెప్టెన్ గంగూలీ బౌలింగ్ ఎంచుకోవడం. ఫైనల్‌లో చేజింగ్‌లో ఒత్తిడి ఉంటుందని తెలిసినా దాదా లక్ష్య ఛేదనకు మొగ్గు చూపాడు. మెగా టోర్నీలో అప్పటి వరకు ఆకట్టుకునే ప్రదర్శన చేసిన తమ బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు కట్టడి చేస్తారని దాదా భావించడమే దీనికి కారణం. కానీ తుది సమరంలో భారత బౌలర్లు అనవసర ప్రయోగాలకు పోయారు. మెగా టోర్నీలో భారత పేసర్లు జహీర్ ఖాన్ (18 వికెట్లు), శ్రీనాథ్ (16 వికెట్లు), ఆశిష్ నెహ్రా (15 వికెట్లు) బంతితో రాణించారు. కానీ ఫైనల్‌లో కొత్తదనం కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. జహీర్ 7 ఓవర్లు బౌలింగ్ చేసి 67 పరుగులు ఇచ్చుకున్నాడు. జవగళ్ శ్రీనాథ్ పది ఓవర్లలో ఏకంగా 87 పరుగులు ఇచ్చాడు. నెహ్రా 10 ఓవర్లలో 57 రన్స్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ బౌలింగ్ చేసిన పాతిక సంవత్సరాల జహీర్ 15 పరుగులు ఇచ్చుకున్నాడు. ఆ ఓవర్ పూర్తి చేయడానికి జహీర్ 10 బంతులు వేయవలసి వచ్చింది. (2011 వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో ఇదే జహీర్ అదరగొట్టేశాడు). ఆసీస్‌కు ఆడమ్ గిల్‌క్రిస్ట్ (57), మాథ్యూ హేడెన్ (37) శుభారంభం ఇస్తే, మూడవ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ రిక్కీ పాంటింగ్ (121 బంతుల్లో 140 నాటౌట్), డామిన్ మార్టిన్ (88 నాటౌట్) ఒక రేంజ్‌లో ఆడారు. దీనితో ఆస్ట్రేలియా 2 వికెట్ల నష్టానికి 359 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ రెండు వికెట్లూ హర్భజన్‌కే దక్కాయి. అయితే, అతను 8 ఓవర్లే బౌలింగ్ చేశాడు. ఫైనల్‌లో బేసిక్స్‌కు కట్టుబడని భారత బౌలర్లు ధారాళంగా పరుగులు ఇవ్వడంతో పాటు 37 ఎక్స్‌ట్రాలు ఇచ్చుకున్నారు. ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో 360 పరుగుల టార్గెట్ అనేది కొండంత లక్ష్యమని చెప్పవచ్చు. అయితే, టోర్నీ మొత్తం అద్భుతంగా ఆడిన సచిన్‌పై అభిమానులు నమ్మకం పెట్టుకున్నారు. కానీ సచిన్ తొలి ఓవర్లోనే ఔట్ అయ్యాడు. మెక్‌గ్రాత్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టిన సచిన్ బౌలర్ తలపై నుంచి షాట్ ఆడే ప్రయత్నంలో అతనికే క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో భారత అభిమానుల గుండెలు బద్దలయ్యాయి. టార్గెట్ పెద్దది కావడంతో భారత బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. ఒక ఎండ్‌లో వీరేంద్ర సెహ్వాగ్ (81 బంతుల్లో 82) క్రీజ్‌లో నిలబడినప్పటికీ, మరొక ఎండ్‌లో వికెట్లు వరుసగా పడ్డాయి. గంగూలీ (24), ద్రవిడ్ (47), యువరాజ్ సింగ్ (24) నిలదొక్కుకుంటున్న సమయంలో ఔట్ అయ్యారు. జట్టు స్కోరు 147 పరుగుల వద్ద వీరూ రనౌట్ కావడంతో భారత్ విజయంపై ఆశలు వదిలేసుకుంది. ఒత్తిడికి గురైన భారత్ 39.2 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 125 పరుగుల తేడాతో గెలిచింది. 140 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన రిక్కీ పాంటింగ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక కాగా, సచిన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపిక అయ్యాడు. కప్ గెలవలేకపోయామనే బాధ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకునే సమయంలో సచిన్ ముఖంలో స్పష్టంగా కనిపించింది. బౌలింగ్‌లో ప్రాథమికాంశాలకు కట్టుబడి ఉండడం, ఒత్తిడి లోనుకాకుండా ఆడడం అనేది ఆ వరల్డ్ కప్ ఫైనల్ మనకు నేర్పే పాఠం.

# ఫస్ట్ టైమ్ హార్దిక్ లేని లోటు తెలుస్తోందా?

● ఫైనల్‌లో రోహిత్ ఆ సాహసం చేస్తాడా? ● జట్టులో మార్పులు లేకుండా దిగడమే మేలు
● సిరాజ్ బదులు అశ్విన్‌ను ఆడించడం నష్టదాయకం కావచ్చు



అహ్మదాబాద్ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో పదికి పది విజయాలతో ఫైనల్ చేరిన భారత్ మరొక్క మ్యాచ్ గెలిస్తే చాలు కప్పును ముద్దాడుతుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడేందుకు ఆటగాళ్లు ఇప్పటికే ప్రాక్టీస్ మొదలుపెట్టారు. కోచింగ్ స్టాఫ్ తమ వ్యూహాలకు పదును పెట్టారు. అయితే, మెగా ఫైనల్ ముంగిట అభిమానులు కూడా తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. భారత తుది జట్టులో ఒక మార్పు చేయాలని సూచిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన సెమీఫైనల్‌లో స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఆస్ట్రేలియా బ్యాటర్లు ఇబ్బంది పడిన నేపథ్యంలో అశ్విన్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆసీస్ జట్టులో ఎక్కువ మంది లెఫ్ట్ హ్యాండర్లు ఉండడంతో ఆఫ్ స్పిన్నర్ అయిన అశ్విన్ ప్రభావం చూపుతాడని అభిప్రాయపడుతున్నారు.

సిరాజ్ బదులు అశ్విన్‌ను ఆడించాలని కొందరు సూచిస్తున్నారు. మరికొందరేమో సిరాజ్‌ను పక్కన పెట్టడం ఇబ్బందికరం కావచ్చు కనుక సూర్య స్థానంలో అశ్విన్‌ను తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే, ఈ మార్పు చేయడం అంత తేలిక ఏమీ కాదు. సిరాజ్‌ను తప్పిస్తే ఇద్దరు పేసర్లతోనే భారత్ బరిలోకి దిగవలసి ఉంటుంది. అదే సూర్యను తప్పిస్తే టాప్-5 బ్యాటర్లపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. బ్యాటింగ్ భారం మొత్తాన్ని వారే మోయవలసి ఉంటుంది. ఎందుకంటే జడేజా అంత దూకుడుగా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. మరొక వైపు సూర్య ఇప్పటి వరకు పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, తనదైన రోజు అతను సృష్టించే విధ్వంసం ఎలా ఉంటుందో విదితమే. బంతుల వ్యవధిలోనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా అతని సొంతం. హార్దిక్ గాయపడి ఉండకపోయి ఉంటే సిరాజ్ బదులు అశ్విన్‌ను ఆడించే సౌలభ్యం రోహిత్ శర్మకు ఉండేది. ఇప్పటి వరకు షమీ సత్తా చాటుతుండడంతో హార్దిక్ లేని లోటు తెలియలేదు. కానీ సెమీస్‌లో మిచెల్, విలియమ్సన్ ఆడుతున్నప్పుడు మాత్రం ఆరవ బౌలింగ్ ఆప్షన్ లేని లోటు కనిపించింది. అయితే, లక్కీగా షమీ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీయడంతో పని తేలికైంది. ఫైనల్‌కు హార్దిక్ అందుబాటులో ఉండి ఉంటే జట్టు మరింత బలంగా ఉండేది. ఎందుకంటే గుజరాత్ టైటాన్ కెప్టెన్ హార్దిక్ పాండ్యకు ఐపీఎల్‌లో ఇది హోమ్ గ్రౌండ్. హార్దిక్ లేని వేళ ఇప్పుడు రోహిత్ ముందు ఉన్న బెటర్ ఆప్షన్ తుది జట్టులో మార్పులు లేకుండా బరిలోకి దిగడమే. ఒక్క మార్పు చేసినా అది పెద్ద సాహసమే అవుతుంది. సూర్యను తప్పిస్తే బ్యాటింగ్ బలం తగ్గుతుంది, సిరాజ్‌ను పక్కన పెడితే ఇద్దరే పేసర్లతో ఆడవలసి ఉంటుంది. ఇది ఏమీ చెన్నై పిచ్ కాదు కనుక రోహిత్ ఏమి చేస్తాడో చూడాలి.

## విశాఖలో టీమిండియా-ఆసీస్ టీ20 మ్యాచ్
## ప్రారంభమైన టిక్కెట్ల అమ్మకం

● వరల్డ్ కప్ టోర్నీ ముగిశాక టీమిండియా, ఆసీస్ మధ్య టీ20 సిరీస్ ● 23 నుంచి డిసెంబర్ 3 వరకు 5 మ్యాచ్‌ల సిరీస్
● తొలి మ్యాచ్‌కు విశాఖ ఆతిథ్యం



విశాఖపట్నం : ఈ నెల 23న విశాఖలోని మధురవాడ స్టేడియంలో టీమిండియా, ఆస్ట్రేలియా జట్లు టీ20 మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఆ మ్యాచ్ కోసం ఆఫ్‌లైన్ విధానంలో టిక్కెట్ల అమ్మకం శుక్రవారం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి టిక్కెట్ల అమ్మకం షురూ చేశారు. మధురవాడ స్టేడియంతో పాటు మునిసిపల్ స్టేడియం, గాజువాక ఇన్‌డోర్ స్టేడియంలోనూ టిక్కెట్ల అమ్మకాలు జరుగుతున్నాయి. రూ. 600, రూ. 1500, రూ. 2000, రూ. 3000, రూ. 3500 ధరల శ్రేణిలో టిక్కెట్ల విక్రయాలు చేపట్టారు. వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్ ముగిసిన అనంతరం టీమిండియా, ఆసీస్ మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనున్నది. ఆ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌కు విశాఖ ఆతిథ్యం ఇస్తోంది. ఈ నెల 23 నుంచి డిసెంబర్ 3 వరకు సిరీస్ జరగనున్నది.

## ధోనీ, గిల్‌క్రిస్ట్‌కు సాధ్యంకాని రికార్డు అందుకున్న డికాక్

● ప్రపంచ కప్ సింగిల్ ఎడిషన్‌లో 500 పరుగులు చేసి, 20 మందిని పెవిలియన్‌కు పంపిన డికాక్
● ప్రపంచ కప్ చరిత్రలోనే ఇది తొలిసారి
● 2015 ప్రపంచ కప్ టోర్నీలో 237 పరుగులు చేసి 15 మందిని పెవిలియన్ చేర్చిన ధోనీ



కోల్‌కతా : ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో అద్వితీయ ఆట తీరుతో ఆకట్టుకున్న దక్షిణాఫ్రికా సెమీస్‌లో మాత్రం చతికిలపడి తన ప్రస్థానం ముగించింది. కోల్‌కతాలో ఆస్ట్రేలియాతో గురువారం జరిగిన సెమీస్‌లో దక్షిణాఫ్రికా పోరాడి ఓడింది. ఇదే తన చివరి ప్రపంచ కప్ టోర్నమెంట్ అని ప్రపంచ కప్ మ్యాచ్‌ల ప్రారంభానికి ముందు సఫారీ వికెట్‌కీపర్ బ్యాటర్ క్వింటన్ డికాక్ ప్రకటించాడు. ఈ టోర్నీలో భీకర ఫామ్‌తో ప్రత్యర్థులకు వణుకు పుట్టించిన డికాక్ 594 పరుగులు చేశాడు. వాటిలో నాలుగు సెంచరీలు కూడా ఉన్నాయి. ఈ టోర్నీలో ఇన్ని శతకాలు సాధించిన ఒకే ఒక్కడిగా నిలిచాడు. అతను బ్యాట్‌తోనే కాదు, వికెట్‌కీపర్‌గానూ శభాష్ అనిపించుకున్నాడు. అతను 20 మందిని అవుట్ చేశాడు.

టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ 16 మందిని పెవిలియన్ చేర్చాడు. ప్రపంచ కప్ చరిత్రలో సింగిల్ ఎడిషన్‌లో 500 పరుగులు సాధించి 20 మందిని ఔట్ చేసిన ఏకైక ఆటగాడిగా డికాక్ సరికొత్త రికార్డు సృష్టించాడు. 2003లో ఆసీస్ మాజీ వికెట్‌కీపర్ ఆడం గిల్‌క్రిస్ట్ వికెట్ల వెనుక 21 మందిని అవుట్ చేశాడు. అతను బ్యాట్‌తో మాత్రం 408 పరుగులు మాత్రమే రాబట్టగలిగాడు.

భారత మాజీ వికెట్‌కీపర్ బ్యాటర్ ఎంఎస్ ధోనీ 2015 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో 237 పరుగులు చేసి, 15 మందిని అవుట్ చేశాడు. అలాగే, టామ్ లాథమ్ 21 వికెట్లు (2019), అలెక్స్ కేరీ 20 వికెట్లు (2019), కుమార్ సంగక్కర 17 (2003), ఆడం గిల్‌క్రిస్ట్ 17 (2007) వికెట్లు సాధించారు.

## వరల్డ్ కప్ ఫైనల్‌కు ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ

● రేపు ఇండియా, ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ కప్ ఫైనల్
● ఇప్పటికే అహ్మదాబాద్‌కు చేరుకున్న టీమిండియా
● ఫైనల్‌ను వీక్షించేందుకు వెళ్లనున్న ప్రధాని మోడీ, ధోనీ



అహ్మదాబాద్ : అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియం వేదికగా ఆదివారం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చరిత్రాత్మకమైన ఆ మ్యాచ్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే, ప్రపంచ విజేత టైటిల్ కోసం జరిగే ఆ పోరును వీక్షించేందుకు స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కానున్నారట. ఆ మ్యాచ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారని చెబుతున్నారు. మోడీతో పాటు క్రికెట్ దిగ్గజాలు ఎమ్ఎస్ ధోనీ, కపిల్ దేవ్ కూడా మ్యాచ్‌కు హాజరవుతారని తెలుస్తోంది.

### టీమిండియా-ఆసీస్
## వరల్డ్ కప్ ఫైనల్‌కు అంపైర్లు ప్రకటన



● ముగింపు దశకు ఐసీసీ వరల్డ్ కప్ టోర్నీ ● రేపు అహ్మదాబాద్‌లో ఫైనల్ మ్యాచ్ ● టైటిల్ పోరులో తలపడనున్న టీమిండియా, ఆస్ట్రేలియా

అహ్మదాబాద్ : భారత్ ఆతిథ్యం ఇస్తున్న ఐసీసీ వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ ఆదివారం (19న) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్నది. ఈ టైటిల్ సమరంలో విధులు నిర్వహించే అంపైర్లను ఐసీసీ తాజాగా ప్రకటించింది. మైదానంలో అంపైర్లుగా రిచర్డ్ కెటిల్‌బరో, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ వ్యవహరిస్తారు. జోయెల్ విల్సన్ థర్డ్ అంపైర్‌గా విధులు నిర్వర్తించనున్నారు. ఆండీ పైక్రాఫ్ట్ మ్యాచ్ రిఫరీగా వ్యవహరించనున్నారు. 50 ఏళ్ల రిచర్డ్ కెటిల్‌బరో ఇంగ్లండ్‌కు చెందిన వ్యక్తి. ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడారు. ఆ తరువాత అంపైరింగ్ కెరీర్‌ను ఎంచుకున్నాడు. అంపైరింగ్‌లో వివాదరహితుడిగా పేరు పొందారు. ఇప్పటి వరకు 112 టెస్ట్ మ్యాచ్‌లు, 159 వన్డే మ్యాచ్‌లు, 51 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో అంపైరింగ్ విధులు నిర్వర్తించారు. మరొక అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ కూడా బ్రిటన్‌కు చెందినవాడే. ఇంగ్లండ్ తరఫున జాతీయ జట్టుకు కూడా ఆడారు. ప్రధానంగా లెఫ్టార్మ్ స్పిన్నర్. క్రికెట్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పిన తరువాత అంపైరింగ్ వైపు అడుగులు వేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటి వరకు 92 టెస్ట్ మ్యాచ్‌లు, 159 వన్డే మ్యాచ్‌లు, 40 అంతర్జాతీయ టీ20 పోటీల్లో అంపైర్‌గా వ్యవహరించారు.

## బంతి స్వింగ్ కాకపోతే తాను ఏమి చేస్తాడో చెప్పిన షమీ

● వరల్డ్ కప్ టోర్నీలో షమీ వికెట్ల వేట ● 6 మ్యాచ్‌ల్లో 23 వికెట్లు
● సెమీస్‌లో కివీస్‌పై 7 వికెట్లు తీసిన షమీ



అహ్మదాబాద్ : సొంత గడ్డపై జరుగుతున్న వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో తొలి నాలుగు మ్యాచ్‌లకు రిజర్వ్ బెంచ్‌పై ఉన్న టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ఆ తరువాత జట్టులోకి వచ్చి ఏ స్థాయిలో విజృంభిస్తున్నాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరు మ్యాచ్‌లలో 23 వికెట్లు పడగొట్టి తనలోని కసిని అతను క్రికెట్ ప్రపంచానికి చాటిచెప్పాడు. టోర్నీలో అతను మూడు సార్లు 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. సెమీస్‌లో న్యూజిలాండ్‌పై 7 వికెట్ల ప్రదర్శన షమీ కెరీర్‌లో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో తన బౌలింగ్ ప్రదర్శన అమోఘమైన రీతిలో సాగుతుండడం పట్ల షమీ స్పందించాడు. 'మొదట మ్యాచ్‌లో పరిస్థితి ఎలా ఉందో గమనిస్తాను. పిచ్ ఎలా స్పందిస్తోంది? బంతి స్వింగ్ అవుతోందా, లేదా? అని పరిశీలిస్తాను. ఒకవేళ బంతి స్వింగ్ కాకపోతే మాత్రం స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేసేందుకు ప్రయత్నిస్తాను. స్వింగ్ లేనప్పుడు వికెట్ టు వికెట్ బౌలింగ్ చేయడం వల్ల బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడి పెంచే వీలు ఉంటుంది. బ్యాటర్లను డ్రైవ్ చేసేలా పురిగొల్పేందుకు ఒక ప్రత్యేక జోన్‌లో బంతిని పిచ్ చేస్తాను. దానితో వారు డ్రైవ్ చేసేందుకు ప్రయత్నించి క్యాచ్ ఇస్తారు' అంటూ షమీ తన గేమ్ స్ట్రాటజీని వివరించాడు.

# కింగ్‌కు అరుదైన గౌరవం

● జైపూర్‌లో కోహ్లి మైనపు విగ్రహం ● ఇటీవల వన్డేల్లో 50వ సెంచరీ సాధించిన కోహ్లి ● సచిన్ రికార్డు తెర మరుగు ● జైపూర్ నహర్‌గఢ్ కోటలో వ్యాక్స్ మ్యూజియం ● కోహ్లి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు



జైపూర్ : టీమిండియా పరుగుల రారాజు విరాట్ కోహ్లి ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో సెంచరీల మోత మోగిస్తున్నాడు. న్యూజిలాండ్‌తో సెమీస్‌లో అతను 50వ సెంచరీ సాధించి సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో కోహ్లి పలు రికార్డులను సవరించాడు. ఈ నేపథ్యంలో, టీమిండియా కింగ్‌కు అరుదైన గౌరవం లభించింది. జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న మైనపు విగ్రహాల మ్యూజియంలో కోహ్లి విగ్రహం కూడా ఏర్పాటు చేయనున్నారు. దీనిపై జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాప డైరెక్టర్ అనూప్ శ్రీవాస్తవ స్పందించారు. ఇక్కడ కోహ్లి మైనపు విగ్రహం ఏర్పాటు చేయాలని పర్యాటకులు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పుడు కోహ్లి వన్డే మ్యాచ్‌లలో 50 సెంచరీలతో అద్భుతమైన రికార్డు నమోదు చేశాడని, మరొక వైపు భారత్ వరల్డ్ కప్ టైటిల్‌కు చేరువలో నిలిచిందని, విగ్రహం ఏర్పాటు చేయడానికి ఇంత కంటే మంచి తరుణం ఏమి ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతానికి బంక మన్నుతో కోహ్లి నమూనా విగ్రహం రూపొందించామని, మరొక నెలలో పూర్తి స్థాయి మైనపు విగ్రహం తయారు చేస్తామని శ్రీవాస్తవ చెప్పారు. కోహ్లి తనకు ఆదర్శం అని చెప్పుకునే సచిన్ టెండూల్కర్ మైనపు విగ్రహాన్ని కూడా మ్యూజియంలో ఏర్పాటు చేస్తున్నామని శ్రీవాస్తవ తెలియజేశారు.

# సూర్య సినిమా



విజయ్ ధరణ్, సిమ్రాన్ గుప్తా, అనన్యా నాగళ్ల హీరో హీరోయిన్లుగా నటించిన హారర్ అండ్ కామెడీ ఫిల్మ్ అన్వేషి. అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై వీజే ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ చైతన్ భరద్వాజ్ అందించగా.. సినిమాటోగ్రఫర్గా కేకే రావు వ్యవహరించారు. ఎడిటర్గా కార్తీక శ్రీనివాస పనిచేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీన నవంబర్ 17న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరో విజయ్ ధరణ్ చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

## అన్వేషి ప్రేక్షకులను మెప్పిస్తుంది

నా ఫస్ట్ మూవీ ఓటీటీలో రిలీజ్ అయింది. పెద్దగా గుర్తింపురాలేదు. రెండు మూడు సినిమాల్లో హీరోగా నటించినా.. అవి రిలీజ్ అవ్వలేదు. డైరెక్టర్ విజయ్ ఖన్నా గారు ఆడిషన్స్కు పిలవడంతో నా అన్వేషి మూవీ జర్నీ స్టార్ట్ అయింది. కథ విన్న తరువాత బెస్ట్ ఫిల్మ్ అవుతుందని అనిపించింది. కథలో కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి. ఫ్రెష్గా ఉన్నాయి. ఇంతకుముందు చూసిన సినిమాల్లాగా అనిపించలేదు. లవ్ స్టోరీతో స్టార్ట్ అవుతుంది సినిమా. హర్రర్ మిక్స్ ఉంటుంది. లవ్ థ్రిల్లర్గా అని చెప్పొచ్చు.
కథలోకి వెళితే.. మారేడుకోన గ్రామంలో దారి సమస్య ఉంటుంది. దీనికి మెయిన్ కారణం.. ఆసుపత్రిలో అనుమానాస్పద ఘటనలు జరుగుతుంటాయి. ఎందుకు ఇవి జరుగుతుంటాయి. అక్కడికి డిటెక్టివ్ అవుదామనుకున్న కుర్రాడు ఎలా వచ్చాడు..? ఆ సమస్యలను ఎలా పరిష్కరించాడు..? అనేది కథ. నన్ను ఫస్ట్ టైమ్ పిలిచి హీరోగా అవకాశం ఇచ్చారు. మా సినిమాకు లక్కీగా థియేటర్లు దొరికాయి.
ముందుగా సినిమాలో వేరే హీరోయిన్స్ను అనుకున్నారు. తరువాత అనన్య నాగళ్ల కథ విని ఒకే చేసింది. పాత్రలో జీవించి.. చాలా బాగా నటించింది. తెలుగు అమ్మాయి కావాలి.. తెలుగు మాట్లాడే అమ్మాయి ఉండాలని అనన్య నాగళ్లను సెలెక్ట్ చేశారు. సినిమా నా పెయిర్ సిమ్రాన్ గుప్తాతో ఉంటుంది. అయితే కథ అంతా అమ్మాయి చుట్టే ఉంటుంది. ఆడియన్స్ స్మార్ట్ అయిపోయారు. అందుకే క్లూ గెస్ చేయకుండా పోస్టర్ కట్ చేశారు. అనన్యది చాలా ఇంపార్టెంట్ రోల్.
ఎంటర్టైన్మెంట్ పాత్రను నాగిణి గారు చేశారు. నువ్వే నువ్వే మూవీలో తరుణ్–సునీల్ తరహాలో అలాంటి కాంబినేషన్ రిపీట్ అయిందని డైరెక్టర్ గారు చెప్పారు. ఆయన ఆ మాట చెప్పడం చాలా హ్యాపీగా అనిపించింది. నాగి కామెడీ చాలా బాగుంటుంది. ఓ ఆత్మ వల్ల జరిగిన సంఘటలన కారణంగా సినిమాలో ఇన్వెస్టిగేషన్ ప్రారంభం అవుతుంది. కంప్లీట్గా ఫిక్షనల్గా ఉంటుంది.
నాది కొత్త క్యారెక్టర్. అప్కమింగ్ యాక్టర్కు ఈ పాత్ర కొంచెం కష్టమే. కానీ నేను థియేట్రికల్గా ట్రైన్ కావడంతో ఇబ్బంది కాలేదు. చాలా షోలు చేశా. డైరెక్టర్ గారు చెప్పింది బాగా అర్థమయ్యేది. డైరెక్టర్ను బట్టే ఒక యాక్టర్ గానీ.. టెక్నీషియన్ గానీ బయటకు వస్తారు. డైరెక్టర్ చెప్పే విధానం బాగుండడంతో చాలా ఈజీగా చేశాం. సినిమా మేము అనుకున్నదానికంటే చాలా బాగా వచ్చింది. కంప్లీట్గా విలేజ్ రూరల్ బ్యాక్డ్రాప్లో ఉంటుంది. మిస్టరీ అంతా చాలా డిఫరెంట్గా ఉంటుంది. కొంతమందికి షోలు వేసి చూపించాం. అందరూ కథ చాలా ఫ్రెష్గా ఉంది.. ప్రతి క్యారెక్టర్ కొత్తగా ఉందని చెబుతున్నారు. ఎక్కడా బోర్ కొట్టలేదు.. చివరి వరకు ఆ టెన్స్ మెయింటెన్ అయిందన్నారు. సినిమా ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. రేపు ఆడియన్స్ కూడా ఇదే మాట చెబుతారు.
ఈ సినిమా తరువాత నా కెరీర్ కచ్చితంగా బాగుంటుంది. ఇంతకుముందు మాదిరి మళ్లీ ఆఫీస్లా చుట్టు అవకాశాల కోసం తిరిగాల్సిన ఇది లేదు. ట్రైలర్ తరువాతే నాకు కాల్స్ వచ్చాయి. తమిళ్ నుంచి ఒక ఆఫర్ వచ్చింది. కన్నడ నుంచి ఒక డైరెక్టర్ వచ్చారు. బైలింగ్వల్ సినిమాలు ఎక్కువగా చేస్తున్నారు. కొత్తవాళ్ల కోసం చూస్తున్నారు. నాకు లైఫ్లో ఫస్ట్ టైమ్ కాల్స్ వచ్చాయి. ఏ నటుడికి అయినా ఇంకా బెటర్గా చేయాలని అనిపిస్తుంటుంది. డైరెక్టర్ బాగా ఉందని చెప్పినా.. నటుడిగా ఇంకా బాగా చేయాలనిపిస్తుంది. ఆడియన్స్కు ఎలా రీచ్ అవుతుందని అనిపిస్తుంటుంది. నటుడికి ఒక్కోపాత్ర ఛాలెంజింగ్ ఉంటుంది. సినిమాలో తాగుబోతు సీన్ ఒకటి ఉంటుంది. చాలా బాగా వచ్చింది.
నటుడిగా ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ వెళ్లాలి. తమిళ్లో విలన్గా అడిగారు. ఇంకా మాట్లాడుతున్నాం. రాజేంద్రప్రసాద్ సినిమాలో నాకు ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. అది చాలా మంచి సినిమా అవుతుంది. అందులో రాజేంద్రప్రసాద్ హీరో. నాది మంచి పాత్ర. హీరోగా చేయాలనే లేదు. ఒక నటుడిగా ఏ అవకాశం వచ్చినా నటిస్తా.
ఈ సినిమాకు లక్కీగా మాకు మంచి ప్రొడ్యూసర్ దొరికారు. ఆయనకు ఇతర బిజినెస్లు ఉన్నా.. ఇక ఎక్కువగా నిర్మాణ రంగంలోనే ఉండాలని ఫ్యామిలీ అంతా ప్రొడక్షన్లోకే వచ్చేశారు. సరదాగా చేద్దామని కాకుండా.. చాలా మంచి సినిమాలు తీస్తున్నారు. తరువాత మరో మూడు మంచి సినిమాలు ఉన్నాయి. సినిమా ఆడకపోతే గుండు కొట్టించుకుంటా అని చెప్పా. నాకు సినిమాపై నమ్మకంతో ఉన్నా. కథ విన్నప్పుడే బెస్ట్ వస్తుందని తెలుసు. ప్రొడక్షన్ వాల్యూస్ పెరగడం.. టెక్నీషియన్స్ పెద్ద పెద్ద వాళ్లు చేరడంతో సినిమా హిట్ అవుతుందని నమ్మకం ఏర్పడింది. నేను నిజాయితీగానే చెప్పా. ఇదే లాస్ట్ సినిమా. ఇండస్ట్రీ వదిలేసి పోదామని అనుకున్నా. ఫస్ట్ అండ్ లాస్ట్ ప్రయత్నంగా చేశా. లక్కీగా సినిమా చాలా బాగా వచ్చింది. సినిమా నిజంగా ఎవరైనా బాగోలేదంటే నేను గుండు గీయించుకోవడానికి రెడీగా ఉన్నా. డైరెక్టా ఫిల్మ్చాంబర్ వద్ద గుండు గీయించుకుని వీడియో పెడతా. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ చిన్న హీరో.. పెద్ద హీరో అని కాకుండా క్వాలిటీతో చేశారు. సాంగ్స్ చాలా బాగా వచ్చాయి. ఈ ప్రొడక్షన్లోనే ఇంకో సినిమా చేయాలని అనుకుంటున్నాం. మా డైరెక్టర్ గారు ఒక కథ అనుకున్నాం. అన్వేషి-2 కూడా రాబోతుంది. అది ఇంకా నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. అన్వేషి అంటే ఫైండింగ్ ట్రూత్.. అని చెప్పారు.

## పర్య్వామ్ ప్రేక్షకులు వీక్షించి పెద్ద విజయాన్ని అందించాలి




స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్తో పర్య్వామ్ అనే చిత్రం రాబోతోంది. శ్రీమాన్ మూవీస్ ప్రజెంట్స్, మిత్రా మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జే.డి. స్వామి దర్శకత్వంలో తెరకెక్కగా.. జె.సుధాకర్, శివ.బి, రాజీవ్ కుమార్.బి, లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) లు సంయుక్తంగా ఈ పర్య్వామ్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్గా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ను గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ను చిత్రయూనిట్ ఘనంగా సత్కరించింది. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్ విష్ణుమూర్తి గారు, ఐఆర్ఎస్ మురళీ మోహన్ గారు, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్ రెడ్డి గారు, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్రయూనిట్కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. అనంతరం చిత్ర యూనిట్ మాట్లాడింది.

## కోటబొమ్మాళి పీఎస్ థ్రిల్ చేస్తుంది



రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో అర్జున ఫల్గుణ ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ మీడియా మిత్రులతో ఇలా ముచ్చటించారు.
నా కెరీర్లో ఎక్కువ పోలీస్ క్యారెక్టర్సే వస్తున్నాయి. తమిళంలో చాలా చేశాను కానీ.. తెలుగు ఆడియెన్స్కు మాత్రం ఫస్ట్ టైమ్ పోలీస్ గెటప్లో కనిపిస్తున్నా. ప్రస్తుతం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తుంది. వాటిలో పోలీస్ ఆఫీసర్గానే కనిపించాలి. అయితే ప్రతి స్క్రిప్ట్ డిఫరెంట్గా ఉంటుంది. ఇది కూడా డిఫరెంట్గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కనిపించాలని చాలా ట్రై చేస్తున్నా. నేను కథే హీరోగా భావిస్తా. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీస్ ఆఫీసర్, నేనొక పోలీస్ ఆఫీసర్. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది.. పోలీసులపై పొలిటికల్ ప్రెజర్ ఏ విధంగా ఉంటుందనేది ఈ మూవీ కాన్సెప్ట్. క్యాట్ అండ్ మౌస్ గేమ్లా థ్రిల్ చేసేలా సినిమా ఉంటుంది. స్క్రీన్ప్లే చాలా ఇంట్రెస్టింగ్గా ఉంటుంది. ఇప్పుడు ఎలక్షన్ టైమ్లో రావడం మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఓటు గురించి అవగాహన కల్పించేలా లైన్ కూడా ఉంటుంది. నాయట్టుకి రీమేక్ అయినా.. దానికి దీనికి చాలా మార్పులు చేశారు. ఇందులో నా క్యారెక్టర్ బాగా పెంచారు. ఈ చిత్రంలో నాకు స్మోకింగ్ చేయడం ఛాలెంజింగ్గా అనిపించింది. ఇప్పటివరకూ ఏ సినిమాలోనూ ఇలాంటి సీన్ చేయలేదు. అందుకే ఛాలెంజింగ్గా అనిపించింది. క్యారెక్టర్కి ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది. పొలిటికల్ సిస్టమ్, పోలీస్ సిస్టమ్ గురించి చూపించాం కానీ.. ఏ పార్టీకి సంబంధం ఉండదు. లింగిడి లింగిడి పాటకు మంచి రెస్పాన్స్ రావడం సంతోషంగా ఉంది. దర్శకుడు తేజ మార్ని చాలా క్వాలిటీగా తీశారు. మంచి క్యారెక్టర్స్ చేయడమే నా గోల్. వరలక్ష్మి చాలా డిఫరెంట్గా చేసిందని ప్రేక్షకులు అనుకోవాలనుకుంటా. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటించడానికి రెడీ. సంక్రాంతికి నేను నటించిన హనుమాన్ విడుదలవుతోంది. కన్నడలో సుదీప్తో కలిసి మ్యాక్స్ చిత్రంలో నటిస్తున్నా. మరికొన్ని ప్రాజెక్టులు లైన్లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్మెంట్స్ వస్తాయి.

## బాబ్జీ దర్శకత్వంలో పోలీసు వారి హెచ్చరిక



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ తన తొలి ప్రయత్నంగా నిర్మిస్తున్న పోలీస్ వారి హెచ్చరిక చిత్రం సింగిల్ షెడ్యూల్లో శరవేగంగా జరుగుతుంది. రెగ్యులర్ గా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ముహూర్తాలు, సాంప్రదాయ పద్ధతులకు, అట్టహాసాలకు భిన్నంగా దసరా పండగ రోజున సినీ కళామతల్లికి జై...వర్ధిల్లాలి తెలుగు సినీ పరిశ్రమ... వర్ధిల్లాలి భారతీయ సినీ పరిశ్రమ అనే నినాదాల మధ్య యీ సినిమా ప్రారంభోత్సవం జరిగింది.
దసరా రోజున ప్రారంభమైన యీ చిత్రం తాలుకు షూటింగ్ కార్యక్రమాలు హైదరాబాదు, ఘట్ కేసర్, ఘణపూర్, షామీర్ పేట తదితర ప్రదేశాలలో జరుపుకుంటూ 50 శాతం షూటింగ్ ను పూర్తి చేసుకుందని, ఇప్పటి వరకు జరిగిన షూటింగ్ లో సినిమాలోని కీలక ఘట్టాలతో పాటు మూడు పాటలు, రెండు ఫైట్ లను పూర్తి చేసుకుందని, డిసెంబర్ మొదటివారం నాటికి యీ చిత్రం తాలూకు షూటింగ్ మొత్తం పూర్తవుతుందని - దర్శకుడు బాబ్జీ తెలిపారు. అఖిల్ సన్నీ, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, గిడ్డేష్, హనుమా, బాబూరాం, గోవింద్, గంటమోగిన రవితేజ , వేణు రాక్, సకారం, ల్యాబ్ శరత్, హిమజ, జయ వాహిని, మేఘనా ఖుషి , రుచిత, ఉజ్జ్వలా రెడ్డి తదితరులు నటిస్తున్నారు.

## సినీ ప్రముఖులచే కూచిపూడి వెంకట్ చిట్టిముత్యాలు



**ప్రముఖ నిర్మాతలు**
**దిల్ రాజు – టి.జి.విశ్వప్రసాద్**
**ప్రముఖ దర్శకులు**
**హరీష్ శంకర్ – అనిల్ రావిపూడి**

ఫుడ్ ఇండస్ట్రీలో అనేక విప్లవాలు అలవోకగా ఆవిష్కరిస్తున్న వంటల మాంత్రికుడు కూచిపూడి వెంకట్ కిచెన్ కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఉలవచారు, రాజుగారి తోట, కూచిపూడి పలావ్, రాజుగారి కోడి పలావ్, మారేడుమిల్లి వంటి అద్భుత విజయాలతో ఫుడ్ ఇండస్ట్రీలో సూపర్ స్టార్గా వెలుగొందుతున్న కూచిపూడి వెంకట్ తాజాగా చిట్టిముత్యాలు పేరుతో మరో రెస్టారెంట్కు శ్రీకారం చుట్టారు. స్వతహాగా ఆయన దర్శకుడు కావడంతో దీనికి రొమాన్స్ విత్ రైస్ అనే ట్యాగ్ లైన్ పెట్టారు. హైదరాబాద్, హైటెక్ సిటీ సమీపంలో... మాదాపూర్, అయ్యప్ప సొసైటీలోని ఇమేజ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన చిట్టిముత్యాలు (రొమాన్స్ విత్ రైస్) రెస్టారెంట్ను ప్రఖ్యాత నిర్మాతలు దిల్రాజు, టిజి విశ్వప్రసాద్... సంచలన దర్శకులు హరీష్ శంకర్, అనిల్ రావిపూడి ప్రారంభించారు. దిల్రాజు, రెస్టారెంట్ రిబ్బన్ కట్ చేయగా, హరీష్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేశారు.



## వారాహి టైటిల్ లోగో

రాజశ్యామల బ్యానర్పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబరు - 2 సినిమాకు మహేంద్రగిరి వారాహి టైటిల్ ఖరారు చేశారు. హీరో సుమంత్ టైటిల్ లోగోను విడుదల చేశారు. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కధాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర దర్శకులు జాగర్లపూడి సంతోష్ తెలిపారు. రాజశ్యామల ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై చిత్ర నిర్మాణం జరుగుతోందని, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. సుమంత్ , మీనాక్షి గోసామి, వెన్నెల కిషోర్, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, సత్యసాయి శ్రీనివాస్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు, కాలివు మధు, ఎం. సుబ్బారెడ్డి నిర్మాతలుగా ఉన్న ఈ సినిమాకు కథ మురళి రచన , దర్శకత్వం సంతోష్ జాగర్లపూడి.

## రీ-సౌండ్ చేస్తున్న సౌండ్ పార్టీ



ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్ ని ముందే చెప్పే స్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్ తో ఇప్పటికే టాలీవుడ్ లో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సౌండ్ పార్టీ' చిత్రం ట్రైలర్ గురువారం విడుదలైంది. రెండున్నర నిమిషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుండి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచు డైలాగ్స్ తో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా హీరో వీజే సన్ని, శివన్నారాయణ కు మధ్య వచ్చే డైలాగ్స్ క్రేజీ గా ఉంటూ యూత్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచ్చుతునకే "ప్రస్తుతం యూత్ అంతా జియో , ఓయో మీదే నడుస్తోంది అంటూ శివన్నారాయణ చెప్పిన డైలాగ్. వీరితో పాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వీ ఇంకా ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి కమెడియన్స్ పేరు తెచ్చుకున్న వాళ్లంతా ఈ చిత్రంలో కనిపిస్తున్నారు. మోహిత్ రెహమానికి మ్యూజిక్ , శ్రీనివాస రెడ్డి సినిమాటోగ్రఫీ బాగా కుదిరినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం ఫ్యామిలీ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.